DATE: 25-08-2022 RNI NO : TELTEL/2021/81092

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 126

పేజీలు - 08
వెల: రూ 5/-

prajamantalu.com

గురువారం 25 ఆగస్టు, 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



కవిత పరువుకు నష్టం కలిగించేలా చర్యలు సిటీ సివిల్‌కోర్టు మధ్యంతర ఉత్తర్వులు 5లో



మధ్యప్రదేశ్‌లో ఓబీసీలకు న్యాయపరంగా రిజర్వేషన్లు మధ్యప్రదేశ్ ఓబీసీ సంక్షేమ కమిషన్‌తో తెలంగాణ బీసీ కమిషన్ భేటీ 5లో

## విశ్వాస పరీక్ష నెగ్గిన నితీశ్ కుమార్

**160మంది విశ్వాసానికి అనుకూలంగా ఓటు**

- బలపరీక్షకు ముందు బీజేపీ సభ్యుల వాకౌట్
- బీజేపీని ఎండగట్టిన సీఎం నితీశ్
- బీజేపీ శాసనసభాపక్ష నేతగా మాజీ స్పీకర్ విజయ్‌కుమార్



పాట్నా,అగస్టు24: బీహార్ సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని మహాకూటమి ప్రభుత్వం బలపరీక్షలో నెగ్గింది. ఓటింగ్‌కు ముందు బీజేపీ సభ్యులు వాకౌట్ చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీజేపీ, జేడీయూ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. అయితే మహారాష్ట్రలో శివసేన మాదిరిగా జేడీయూను చీల్చేందుకు బీజేపీ కుట్ర పన్నింది. దీంతో అప్రమత్తమైన నితీశ్ కుమార్, పార్టీ సీనియర్ నేతను సస్పెండ్ చేశారు. అనంతరం బీజేపీ ప్రభుత్వం నుంచి బయటకు వచ్చి సీఎం పదవికి రాజీనామా చేశారు. అయితే ఆ మరునాడే ఆర్జేడీ నేతృత్వంలోని మహాకూటమి మద్దతుతో 8వ సారి సీఎంగా

## యూపిపిఎస్సీలో ఇక వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ ప్లాట్‌ఫామ్

**ఉద్యోగాలకు ఒక్కసారి రిజిస్ట్రేషన్‌తో సరి**

న్యూఢిల్లీ,అగస్టు24: ప్రభుత్వ ఉద్యోగార్థులకు యూపిపిఎస్సీ గుడ్ న్యూస్ అందించింది. దరఖాస్తు పక్రియను మరింత సులభతరం చేసేందుకు యూపీఎస్‌సీ వన్ టైమ్ రిజిస్ట్రేషన్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించింది. దీంతో యూపీఎస్సీ



## రంగంలోకి దిగిన ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్

### పాతబస్తీలో కొనసాగుతున్న ఉద్రిక్తత

### మరో 20మంది ఆందోళనకారుల అరెస్ట్

- రాష్ట్రంలో శాంతిభద్రతలపై సమీక్ష
- ఉన్నతస్థాయి సమీక్షించిన సీఎం కేసీఆర్
- సీఎస్, డీజీపీ, ఇతర ఉన్నతాధికారులతో భేటీ
- పాతబస్తీలో ర్యాలీలు, ధర్నాలు నిషేధం
- ఉద్రిక్తతల నేపథ్యంలో సౌత్‌జోన్ డీసీపీ సాయి వెల్లడి



హైదరాబాద్,అగస్టు24: ఎమ్మెల్యే రాజాసింగ్ వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో పాత బస్తీలో నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. రాజాసింగ్‌ను అరెస్ట్ చేయాలంటూ ఓ వర్గం పలు ప్రాంతాల్లో గత రాత్రి నుంచి ఆందోళనకు దిగింది. చార్మినార్, మదీన, చాంద్రయాణగుట్ట, బార్కాస్, సిటీ కాలేజ్ తదితర ప్రాంతాల్లో వందల సంఖ్యలో రోడ్లపై చేరి రాజాసింగ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## రాజాసింగ్‌ను కట్టడి చేయాలి

- ఆయనతో సమాజానికి ప్రమాదం
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క వెల్లడి



హైదరాబాద్,అగస్టు24: రాజాసింగ్ లాంటి వ్యక్తులు సమాజానికి ప్రమాదకరమని సీఎల్పీ నాయకుడు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆయన మాటలు ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని.. సమాజ శ్రేయస్సు దృష్ట్యా ప్రభుత్వం అతడిని కట్టడి చేయాలన్నారు. చట్టసభల్లో ఉన్న వ్యక్తిలా రాజాసింగ్ మాట్లాడడం లేదని.. అవసరమైతే ఆయన్ని సమాజం నుంచి బహిష్కరించాలని సూచించారు. రాజాసింగ్‌కు


## రాజాసింగ్‌ను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయండి

**స్పీకర్‌కు మజ్లిస్ ఎమ్మెల్యే లేఖ**


హైదరాబాద్,అగస్టు24: గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై శాసనసభాపతికి మజ్లిస్ ఫిర్యాదు చేసింది. విద్వేష వ్యాఖ్యలు చేసిన రాజాసింగ్‌పై చర్యలు తీసుకోవాలని కోరింది. రాజాసింగ్‌ను శాసనసభ నుంచి బహిష్కరించాలని సభాపతికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శాసనసభాపతి పోచారం శ్రీనివాసరెడ్డికి ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషాఖాద్రీ లేఖ రాశారు. పదే పదే తన చర్యలతో.. రాజాసింగ్ శాసనసభ్యునిగా అర్హత కోల్పోతున్నారని సభ వెలుపల, లోపల ఆయన వైఖరి కారణంగా అసెంబ్లీ గౌరవానికి భంగం కలుగుతోందని పేర్కొన్నారు. రాజాసింగ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు శాసనసభ్యునిగా చేసిన ప్రమాణాన్ని

## పత్తిపాక మోహన్, పల్లిపట్టు నాగరాజులకు పురస్కారాలు

న్యూఢిల్లీ,అగస్టు24: కేంద్ర సాహిత్య అకాడమి 2022 సంవత్సరానికి గాను యువ, బాల పురస్కారాలను ప్రకటించింది. దేశ వ్యాప్తంగా మొత్తం 22 మంది రచయితలను బాలసాహిత్య పురస్కారాలకు ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రం సిరిసిల్లకు చెందిన పత్తిపాక మోహన్ కు కేంద్ర సాహిత్య అకాడమి



## ప్రజానాడి






## తెలంగాణలో అలజడులకు కేసీఆర్ ప్లాన్

- ఎఐఎంతో కలిసి బీజేపీ నేతలపై దాడులు
- కల్వకుంట్ల కుటుంబమే శాంతిభద్రతలకు సమస్య
- ఎక్కడ అవినీతి ఉన్నా అందులో వారి వాటా ఉంటోంది
- ప్రజా సంగ్రామయాత్ర కొనసాగిస్తామని బండి వెల్లడి
- కవిత లిక్కర్ కుంభకోణం దృష్టి మళ్లించే కుట్ర
- యాత్రను అడ్డుకోవడంపై బండి సంజయ్
- రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ నేతల దీక్షలు
- హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో నేతల దీక్ష



కరీంనగర్,అగస్టు24: తెలంగాణలో కావాలనే అలజడులు సృష్టించాలని, నెపాన్ని బిజెపిపైకి నెట్టాలన్న కుట్రలో సిఎం కెసిఆర్ ఉన్నాడని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబమే రాష్ట్రంలో శాంతిభద్రతలకు ప్రధాన సమస్యగా మారిందని అన్నారు. ఎంఐఎంతో కలిసి హైదరాబాద్‌లో అల్లర్లు చేయించడానికి సీఎం కేసీఆర్ సిద్ధమయ్యాడని అన్నారు. ముఖ్యమంత్రి కనుసన్నల్లోనే ఈ ప్లాన్ జరుగుతోంది. ఎంఐఎం గూండాలను కట్టడి చేసే పనిని టీఆర్‌ఎస్ సర్కారు చేయట్లేదు. బీజేపీ నాయకులపై దాడి చేయమని ఎంఐఎం గూండాలను రెచ్చగొడుతున్నారని ఆయన ఆరోపించారు. కేసీఆర్ సర్కారు ఎన్ని దుష్ట ప్రయత్నాలు చేసినా ప్రజాసంగ్రామ యాత్రను ఆపేది లేదని బండి సంజయ్ స్పష్టం చేశారు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నిర్వహించిన నిరసన దీక్ష ముగిసిన సందర్భంగా కరీంనగర్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాళ్లతో వచ్చినా.. రాడ్లతో ఎదురొచ్చినా ప్రజా సంగ్రామ యాత్రను ఆపబోమన్నారు. కల్వకుంట్ల కుటుంబ సభ్యుల గడీలను బద్దలు కొట్టేదాకా యాత్ర కొనసాగుతుందని తేల్చి చెప్పారు. ప్రజాసంగ్రామ యాత్ర ముగింపు సభ ఈనెల 27న మధ్యాహ్నం 2 గంటలకు హన్మకొండ ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ లో జరుగుతుందని తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు బండి సంజయ్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఆటంకాలు

## పెట్రో ధరలు వెంటనే తగ్గించాలి

- అంతర్జాతీయంగా తగ్గుతున్న ముడి చమురు
- బీజేపీ విధానాలతో ప్రజలకు కష్టాలు
- ధరలు తగ్గించాలంటూ కేటీఆర్ డిమాండ్



హైదరాబాద్,అగస్టు24: అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా తగ్గుతున్న నేపథ్యంలో ప్రజలపై పెట్రో భారాన్ని తగ్గించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. తగ్గిన ముడిచమురు ధరల మేరకు పెట్రో రేట్లు తగ్గించాలని మోదీని డిమాండ్ చేశారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పెట్రోల్ ధరలు అమాంతం పెరిగిపోయాయని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ధరలు పెరిగినా, తగ్గినా దేశంలో మాత్రం పెట్రో దోపిడీ ఆగడం లేదన్నారు. ప్రస్తుతం ముడి చమురు బ్యారల్ ధర 95 డాలర్లకు తగ్గినా, పెట్రో రేట్లను తగ్గించడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం చెప్పిన లెక్కల ప్రకారమే దేశ ప్రజల నుంచి రూ. 26 లక్షల కోట్లకు పైగా కేంద్రం వసూలు చేసిందని కేటీఆర్ తెలిపారు. ఈ పెట్రో పన్నులను ప్రజల నుంచి

## హక్కుల కోసం పోరాడిన విద్యార్థులపై కేసులా

- యువతే మీ పతనానికి కారణమవుతుంది
- ట్విట్టర్ వేదికగా హెచ్చరించిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్,అగస్టు24: బాసర ట్రిపుల్ ఐటీలో తమ హక్కుల కోసం పోరాడిన విద్యార్థులపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి వేధిస్తోందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. అక్కడ జరుగుతున్న దారుణాలను కప్పిపెడుతూ.. నిజాన్ని వెలుగులోకి తేవడానికి వెళ్తే నిర్బంధిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా..ఈ యువతే

# విశ్వాస పరీక్ష నెగ్గిన నితీశ్ కుమార్

ప్రమాణం చేశారు. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ డిప్యూటీ సీఎం అయ్యారు. ఈ పరిణామాల నేపథ్యంలో బీహార్ అసెంబ్లీ బుధవారం ప్రత్యేకంగా సమావేశమైంది. అయితే స్పీకర్ పదవికి రాజీనామా చేయని బీజేపీ ఎమ్మెల్యే విజయ్ కుమార్ సిన్హాపై నితీశ్ ప్రభుత్వం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టింది. దీంతో బుధవారం ఉదయం అసెంబ్లీ



ప్రారంభం కాగానే స్పీకర్ పదవికి ఆయన రాజీనామా చేశారు. అనంతరం జేడీయూకు చెందిన డిప్యూటీ స్పీకర్ మహేశ్వర్ హజారీ సభను నిర్వహించారు. బలపరీక్షకు ముందు ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వాస తీర్మానంపై సభలో చర్చ జరిగింది. ప్రసంగించిన తేజస్వి యాదవ్, జేడీయూతో తమ భాగస్వామ్యం చారిత్రకమని అన్నారు. ఆ తర్వాత సీఎం నితీశ్ కుమార్ ప్రసంగించారు. బీజేపీ ప్రభుత్వం నుంచి ఎందుకు బయటకు రావాల్సి వచ్చిందో అన్నది వెల్లడించారు. ఈ నేపథ్యంలో బీజేపీ ఎమ్మెల్యేలు నిరసనగా అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. అనంతరం మూజువాణి పద్ధతిలో ఓటింగ్ జరిగింది. 243 మంది సభ్యుల బీహార్ అసెంబ్లీలో, ఓటింగ్ సమయానికి సభలో ఉన్న ఆర్జేడీ, కాంగ్రెస్, జేడీయూ, ఇతర పార్టీలకు చెందిన 164 మంది ఎమ్మెల్యేల్లో 160 మంది విశ్వాస తీర్మానానికి అను కూలంగా ఓటు వేశారు. దీంతో సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని మహాకూటమి ప్రభుత్వం బలపరీక్షలో విజయం సాధించింది. బలపరీక్ష సందర్భంగా బీజేపీపై నితీష్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. మొన్నటి ఎన్నికల గురించే కాదని.. అంతకుముందు ఎన్నికల గురించి కూడా బీజేపీ మాట్లాడాలని అన్నారు. 2015లో బీజేపీ తానే గెలిపించానని చెప్పారు. 2024లో తానేంటో నిరూపిస్తానని నితీష్ ఛాలెంజ్ చేశారు. వాజ్‌పేయి, అద్వానీ లాంటి వారు తనను ఎంతో గౌరవంగా చూసేశారని.. కానీ బీజేపీలో ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవన్నారు. మార్పు కోసం అందరు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

కాగా బలపరీక్షకు ముందే బీహార్ అసెంబ్లీ స్పీకర్ పదవికి విజయ్ కుమార్ సిన్హా రాజీనామా చేశారు. సీఎం నితీష్ కుమార్ నేతృత్వంలోని మహాఘట్ బందన్ ప్రభుత్వం.. విజయ్ కుమార్ సిన్హా పై ఇటీవల అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టింది. తీర్మానం అస్పష్టంగా ఉందని.. రాజీనామా చేసే ప్రసక్తే లేదని సిన్హా కొద్దిరోజుల క్రితం తేల్చి చెప్పారు. అయితే అవిశ్వాస తీర్మానంపై ఇవాళ అసెంబ్లీలో సిన్హా ప్రసంగిస్తూ.. తాను రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

# రంగంలోకి దిగిన ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్

ఉదయం కొంతమంది ఆందోళనకారులను అరెస్టు చేసిన పోలీసులు తాజాగా మరో 20 మందిని షాలిబండ వద్ద అరెస్టు చేశారు. భారీగా మోహరించిన పోలీసులు.. ఈ నేపథ్యంలో పాతబస్తీలోని పలుప్రాంతాల్లో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ పోలీసులను మోహరించారు. నేర విభాగ అదనపు సీపీ ఏఆర్ శ్రీనివాస్ పరిస్థితిని పర్యవేక్షించారు. ఈ రోజు ఉదయం పత్తర్ ఘట్టి కార్పొరేటర్ సోహెల్ ఖాద్రి ఆధ్వర్యంలో షాలిబండలో ర్యాలీకి బయల్దేరగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆందోళన చేస్తున్న 31మందిని అరెస్ట్ చేసి కంచన్ భాగ్ పీఎస్‌కి తరలించారు. ఇదే సమయంలో మధ్యాహ్నం మొఘల్ పురాతో పాటు మీర్ చౌక్ ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వార్తలు రావడంతో వాటిని నమ్మొద్దని పోలీసులు తెలిపారు. ఎలాంటి ర్యాలీలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ క్రమంలో సాయంత్రం ర్యాలీగా వచ్చిన 20 మంది ఆందోళనకారులను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. పాతబస్తీలో ఆంక్షలు.. ఉదయం షాలిబండ ఆందోళన నేపథ్యంలో ముందస్తుగా పోలీసులు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్?ను రంగంలోకి దింపారు. మీర్ చౌక్, చార్మినార్, గోషామహల్ జోన్ల పరిధుల్లో మొత్తం 360 మంది ఆర్ఏఎఫ్ బలగాలు విధుల్లో ఉన్నాయి. లా అండ్ ఆర్డర్ పోలీసులతో కలిసి చార్మినార్ నుంచి ఎ÷-లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న సమయంలోనే మీర్ చౌక్ వద్ద ఈ ర్యాలీలో ఉన్న 20 మందిని అరెస్ట్ చేశారు. మరో వైపు తాజా పరిణామాల నేపథ్యంలో పాతబస్తీ సహా దక్షిణ మండలంలో మద్యం, పాన్ షాపులు, దుకాణాలు, హోటళ్లు రాత్రి 8గంటలకే మూసివేయాలని పోలీసులు ఆదేశించారు. రాత్రి కూడా పోలీసు అదనపు బలగాలు పాత బస్తీ పరిసర ప్రాంతాల్లో పహారా కాయనున్నాయి. రాష్ట్రంలో రెండు రోజులుగా కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో సీఎం కేసీఆర్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రగతిభవన్‌లో ప్రస్తుత పరిణామాలపై సీఎస్, డీజీపీ, ఇతర ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు.

భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ వివాదాస్పద వ్యాఖ్యలపై హైదరాబాద్‌లో రెండో రోజు నిరసనలకు దిగారు. అలాగే బండి సంజయ్ అరెస్ట్ నేపథ్యంలో భాజపా పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రస్తుత పరిణామాలు, శాంతిభద్రతలపై ముఖ్యమంత్రి ఆరా తీసారు. ఈ సమీక్షలో నగరంలోని మూడ కమిషనరేట్ల సీపీలు కూడా హాజరయ్యారు. ఎమ్మెల్సీ కవితపై లిక్కర్ స్కామ్ ఆరోపణలు రావడంతో గత మూడు రోజులుగా భాజపా కార్యకర్తలు



పెద్దఎత్తున నిరసనలు చేపట్టారు. మరోవైపు పాతబస్తీలో ప్రశాంత వాతావరణం కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా యాక్షన్ ఫోర్స్ బలగాలను దించారు. మీర్‌చౌక్, గోషామహల్, చార్మినార్ జోన్ల పరిధిలో పహారా ఏర్పాటు చేశారు. మూడు ఏసీపీ జోన్ల పరిధిలో 360 మంది ఆర్ఏఎఫ్ జవాన్లతో పహారా కాస్తున్నారు. ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, డీజీపీ మహేందర్ రెడ్డి, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల సీపీలు సీవీ ఆనంద్, స్టీఫెన్ రవీంద్ర, మహేశ్ భగవత్‌లో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. హైదరాబాద్ పాతబస్తీలో ర్యాలీలు, ధర్నాలకు అనుమతి లేదని సౌత్‌జోన్ డీసీపీ సాయి తెలిపారు. ఎవరైనా ర్యాలీలు, ధర్నాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్‌మీడియాలో వదంతులను నమ్మొద్దన్నారు. ఓ వ్యక్తి వ్యాఖ్యల వల్ల ఓ వర్గం మనోభావాలు దెబ్బతిన్నాయని చెప్పారు. ఇప్పటికే వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. విచారణ కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేశామన్నారు. యువతను ఉద్దేశపూర్వకంగా కొందరు రెచ్చగొడుతున్నారని ఆయన గ్రహం వ్యక్తం చేశారు. రాజకీయలబ్ది కోసం కొందరు చేస్తున్న కుట్రల్లో యువత పడొద్దని సూచించారు. ఇదిలావుంటే హైదరాబాద్ పాతబస్తీలో ఉద్రిక్తత కొనసాగుతోంది. ఎంఐఎం కార్యకర్తలు రోడ్ల పైకి వచ్చి ఆందోళన చేసారు. నిరసనకారుల ఆందోళనతో పోలీస్ వాహనం ధ్వంసమైంది. దీంతో పాతబస్తీకి అదనపు బలగాలు తరలించారు. కార్యకర్తలను సర్దిచెప్పేందుకు యత్నించిన పోలీసులపై దురుసుగా ప్రవర్తించారు. పోలీస్ వాహనంపై యువకులు రాళ్లు రువ్వారు. ముందస్తుగా పాతబస్తీలో పోలీసులు భారీగా మోహరించారు. దీంతో పాత బస్తీలో హై అలర్ట్ కొనసాగుతోంది.

రాజాసింగ్ ను రిలీజ్ చేయాలంటూ కోర్టు ఆదేశాలివ్వడంతో పోలీసులు మంగళ్ ఘాట్ లోని ఆయన ఇంటి వద్ద విడిచిపెట్టారు. ఈ సందర్భంగా .. తెలంగాణ ప్రభుత్వం తనపై కక్ష కట్టిందని ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. కావాలనే అక్రమ కేసులు పెట్టి వేధిస్తుందన్నారు. కేసులను న్యాయపరంగా ఎదుర్కొంటానని స్పష్టం చేశారు. న్యాయస్థానాలపై తనకు నమ్మకం ఉందన్నారు. న్యాయం తనవైపే ఉందని..త్వరలో అన్ని విషయాలు వెల్లడిస్తానని చెప్పారు. ప్రస్తుతం తనకు న్యాయస్థానం కండిషన్ బెయిల్ ఇచ్చిందన్నారు.

## పత్తిపాక మోహన్, పల్లిపట్టు నాగరాజులకు పురస్కారాలు

బాల పురస్కారానికి ఎంపిక చేశారు. అలాగే ఏపీలోని చిత్తూరు జిల్లా సత్యవేడు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన పల్లిపట్టు నాగరాజుకు కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారం వరించింది. కవి, సాహిత్య విమర్శకులు అయిన పత్తిపాక మోషహన్ నేషనల్ బుక్ ట్రస్ట్ తెలుగు సంపాదకులుగా వ్యవహరిస్తున్నారు. ప్రముఖ కవి, గేయ రచయిత సి.నారాయణరెడ్డి శిష్యుడైన పత్తిపాక మోహన్ రాసిన బాలల తాత బాపూజీ (కవిత్వం) కేంద్ర సాహిత్య పురస్కారానికి ఎంపికైంది.

సిరిసిల్ల పట్టణంలోని చేనేత కుటుంబంలో జన్మించిన పత్తిపాక మోహన్ పిల్లల కోసం అనేక రచనలు చేశారు. పురస్కారానికి ఎంపికైన బాలల తాత బాపూజీతోపాటు.. పిలల కోసం మన కవులు, జో.. అచ్యుతానంద జోజో ముకుంద.. ఒక్కేసి.. పువ్వేసి. చందమామ.. చందమామ రావే వంటి అనేక రచనలు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ భాషల్లోని కథలను తెలుగులోకి అనువదించారు. చిత్తూరు జిల్లా యాసలో కష్ట జీవులు, బడుగుల బతుకులపై 'యాలై పూడ్సింది' శీర్షికతో రచించిన కవితా సంపుటిని కేంద్ర సాహిత్య యువ పురస్కారానికి ఎంపిక చేసింది. 35 ఏళ్ల లోపు సాహిత్య వేత్తలకు కేంద్ర సాహిత్య యువ పురస్కారాలు ప్రకటిస్తారు. 2011లో ప్రారంభించిన ఈ పురస్కారం కింద 50వేల రూపాయల నగదుతో పాటు జ్ఞాపికలను బహూకరిస్తారు. పల్లిపట్టు నాగరాజు తెలుగు భాష ఉపాధ్యాయుడు. శాంతిపురం మండలం పెద్దూరు హైస్కూలులో పనిచేస్తున్న సమయంలో ఆయన 'యాలై పూడ్సింది' కవితా సంపుటిని రాసి 'ఉమ్మడిశెట్టి సత్యాదేవి సాహితీ అవార్డు'ను కూడా అందుకున్నారు. తెలుగు భాషతో పాటు అస్సామీ, బెంగాలీ, బోడో, దోగ్రి, ఆంగ్లము (ఇంగ్లిష్), గుజరాతీ, హిందీ, కన్నడ, కశ్మీరీ, కొంకణి, మైథిలీ, మళయాళం, మణిపురి, మరాఠీ, నేపాలి, ఒడియా, రాజస్థానీ, సంస్కృతం, సింధి, తమిళం, ఉర్దూ భాషల్లో ఉత్తమ రచనలకు కేంద్ర సాహిత్య అకాడమీ ఏటా పురస్కారాలు అందిస్తోంది.

## యూపిపిఎస్సీలో ఇక వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ ప్లాట్‌ఫామ్

భర్తీ చేయనున్న ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే ప్రక్రియ మరింత సులభంగా మారి సమయం ఆదా కానుంది. ఇప్పుడు ఏ జాబ్‌కు అప్లై చేసుకోవాలన్నా ఇది తప్పనిసరి.

ఒక్కసారి రిజిస్టర్ చేసుకుంటే చాలు.. ఇంకెప్పుడైనా దరఖాస్తు చేసుకునేటప్పుడు ప్రక్రియ సులభంగా సాగుతుంది. అయితే యూపీఎస్సీ ఉద్యోగార్థులకు మాత్రం ఇప్పటివరకు ఈ సదుపాయం లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడ్డారు. వాటిని దృష్టిలో పెట్టుకుని తాజాగా ఓటీఆర్‌ను ప్రారంభించింది. వివిధ కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయడానికి యూపీఎస్సీ ఏడాది పొడవునా నిర్వహించే అనేక పరీక్షల కోసం పెద్ద సంఖ్యలో ఆశావహులు దరఖాస్తు చేసుకుంటారు. వారి సమయం ఆదా చేస్తూ, దరఖాస్తు ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు ఓటీఆర్ ప్లాట్‌ఫామ్‌ను ప్రవేశపెట్టారు. దీంతో ప్రతిసారీ ప్రాథమిక వివరాలు ఇవ్వాల్సిన పనిలేదని ఓ సీనియర్ అధికారి తెలిపారు.'ఉద్యోగార్థులు ఇచ్చిన ప్రాథమిక సమాచారాన్ని సర్వర్‌లలో సురక్షితం చేయడంతో ఈ ప్రక్రియ ఉద్యోగార్థులకు చాలా ఉపయోగపడుతుంది. పొరపాటున కూడా తప్పుగా సమాచారం నమోదు అయ్యే అవకాశం ఉండదు. దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేసే ఉద్దేశంతోనే అధికారిక వెబ్‌సైట్ లో వన్ టైమ్ రిజిస్ట్రేషన్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించామని తెలిపారు.



## హక్కుల కోసం పోరాడిన విద్యార్థులపై కేసులా

మీ పతనానికి సైనికులై కదులుతారు..ఖబడ్దార్ అంటూ ట్వీట్ చేశారు. కాగా మంగళవారం నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్?ఐటీ?లో మరో దారుణం జరిగింది. ట్రిపుల్ ఐటీలో సివిల్ ఇంజనీరింగ్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న నిజామాబాద్? జిల్లా డిచ్??పల్లి తండాకు చెందిన రాథోడ్ సురేశ్ అనే స్టూడెంట్ హాస్టల్ ?రూంలో ఫ్యాన్?కు ఉరేసుకున్నాడు. మంగళవారం మధ్యాహ్నం టైంలో తాము హాస్టల్ రూంకు వెళ్లగా.. సురేశ్ ఫ్యాన్?కు వేలాడుతూ కనిపించాడని తోటి స్టూడెంట్లు వెల్లడించారు. వర్సిటీ ఆఫీసర్లకు విషయం చెప్పినా గంటన్నర దాకా ఎవరూ రాలేదని, క్యాంపస్ లో అంబులెన్స్ కూడా లేదన్నారు. క్యాంపస్ ఆసుపత్రిలో సరైన సౌలతులు, మందులు అందుబాటులో ఉంటే సురేశ్ బతికేవాడని స్టూడెంట్లు అంటున్నారు. ఆసపత్రిలో సౌలతులు కల్పించాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. ఈ1, ఈ2, ఈ4 స్టూడెంట్లు మౌనదీక్ష చేపట్టారు. క్యాంపస్ లో పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు.

## రాజాసింగ్‌ను కట్టడి చేయాలి

ఇది కొత్త కాదని.. గతంలో ఇలా చాలా సార్లు వివాదాస్పద వాఖ్యలు చేశారని చెప్పారు. దళితుల అహారపు అలవాట్లపై కామెంట్స్ చేసి వారిని అవమానించారన్నారు. బీజేపీ విధానాలు లౌకికవాదాని పెను ప్రమాదంగా మారాయని.. మిడతల దండు దాడి లాగ బీజేపీ నాయకత్వం సమాజంపై దాడి చేస్తుందని భట్టి ఆరోపించారు. కొంతమంది నాయకులు వారి అవసరాల కోసం ప్రజలను రెచ్చగొడుతూ.. రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం కాదని.. భారత రాజ్యాంగం విలువలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏ మతం గురించి ఎవరు కించపరిచేలా మాట్లాడినా.. సభ్య సమాజం ఖండించాలన్నారు. ఇదిలావుంటే ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కవితతో పాటు ప్రముఖులున్నట్లు వార్తలు వస్తున్నాయని జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. పదవిలో ఉన్నవారు నిజాయితీని నిరూపించుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణలో అవినీతి జరుగుతుందంటున్న బీజేపీ దర్యాప్తు సంస్థలతో విచారణ ఎందుకు జరిపించడం లేదు? అని కోదండరెడ్డి ప్రశ్నించారు. టీఆర్ఎస్, బీజేపీ మధ్య లాలూచీ ఉంది కాబట్టే జాప్యం జరుగుతోందన్నారు.

# లిక్కర్ స్కామ్‌తో తెలంగాణ పరువు పోయింది

## ఆమెను రాష్ట్రం నుంచి బయటకు పంపాలి

## లక్షల కోట్లు సంపాదించిన కేసీఆర్ కుటుంబం

## కేసీఆర్‌ను ఇంటికి పంపిస్తేనే తెలంగాణకు శాంతి

## ఎనిమిదేళ్లలో తెలంగాణలో మార్పు రాలేదు

## దీక్షలో బీజేపీ నేతలు విజయశాంతి, కొండా

హైదరాబాద్,ఆగస్ట్24: ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవిత పేరు రావడంతో దేశ వ్యాప్తంగా తెలంగాణ పరువుపోయిందని బీజేపీ నాయకురాలు విజయశాంతి అన్నారు. లిక్కర్ స్కాంలో కవిత పేరు వినపడటం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్సీ కవితను రాష్ట్రం నుంచి బాయ్‌కాట్ చేయాలన్నారు. బండి సంజయ్ అరెస్ట్‌కు నిరసనగా బిజెపి కార్యాలయంలో ఎంపి లక్ష్మణ్ సమక్షంలో నిరసన దీక్ష చేపట్టారు. హైదరాబాద్ లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలోనూ పలువురు ముఖ్యనేతలు నిరసన దీక్షకు దిగారు. ఆ పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్, మాజీ ఎంపీలు విజయశాంతి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, సినీనటి జీవితా రాజశేఖర్, భాజపా జాతీయ కార్యవర్గ సభ్యులు, ఆ పార్టీ రాష్ట్ర పదాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని విజయశాంతి అన్నారు. రాష్ట్రంలో మార్పు రావాలంటే బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. కేసీఆర్ 5లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని నాశనం చేశారని ఆరోపించారు. కేసీఆర్‌ను గద్దె దించాలని..రాష్ట్రం నుంచి కల్వకుంట్ల కుటుంబాన్ని తరిమికొట్టాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. బండి సంజయ్ యాత్రను అడ్డుకోవడం సిగ్గుచేటని విజయశాంతి మండిపడ్డారు. శాంతియుతంగా నిరసనలు, ధర్నాలు చేస్తుంటే భయమెందుకు అని ప్రశ్నించారు. కేసీఆర్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా..ఎన్ని కేసులు పెట్టినా ఎదర్కొంటామన్నారు. తాము తిరగబడాలి అనుకుంటే ఒక్క క్షణం చాలని హెచ్చరించారు.



బీజేపీ కార్యకర్తలు చాలా స్ట్రాంగ్ అన్నారు. కల్వకుంట్ల ఆటలు సాగవన్న విజయశాంతి.. .కౌంట్ డౌన్ స్టార్టయిందన్నారు. బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఉన్న ఎమ్మెల్సీ కవిత ఇంటి ముట్టడికి వెళ్లిన బీజేపీ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తారా అని టీఆర్ఎస్ సర్కారును బీజేపీ నేత, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం వస్తే మన బతుకులు మారుతాయి అనుకున్నాం. 8 ఏళ్లలోనే మన గతి ఇట్లా అవుతుందని ఎవరూ ఊహించలేదని వ్యాఖ్యానించారు. ఇప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో టెక్స్ట్ బుక్స్ రాలేదు. ఫుడ్ బాగా లేదని బాసర ట్రిపుల్ ఐటీ లో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. కేసీఆర్ నిర్వాకం వల్ల ప్రభుత్వ ఆస్పత్రులకు పేదలు వెళ్లే పరిస్థితి లేదని విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేసినా ఆయన మీద టీఆర్ఎస్ అనేక ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేశాక.. మునుగోడులో అభివృద్ధి పనులు మొదలయ్యాయని గుర్తు చేశారు. నియోజకవర్గం అభివృద్ధి కోసమే రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేశారని చెప్పారు. చేనేత కార్మికులపై జీఎస్టీ ఉండదని.. దీనిపై తప్పుడు ప్రచారంతో వారిని తప్పుదోవ పట్టించేందుకు టీఆర్ఎస్ యత్నిస్తోందని ఆయన వివరించారు. ప్రధాని మోడీని ఉద్దేశించి సీఎం కేసీఆర్ వాడుతున్న భాష సరిగ్గాలేదని, దాన్ని మార్చు కోవాలని విశ్వేశ్వర్ రెడ్డి హితవు పలికారు. భువనగిరి ఎయిమ్స్, రాష్ట్రంలో అనేక జాతీయ రహదారులు ప్రధాని మోడీ హయాంలోనే వచ్చాయన్నారు. గ్రామ పంచాయతీలకు నిధులను కేంద్ర ప్రభుత్వమే ఇస్తుంది. అయితే ఆ నిధులను నేరుగా పంచాయతీలకు కాకుండా తనకు ఇవ్వాలని కేసీఆర్ అంటున్నారని ఆయన పేర్కొన్నారు.

## వెనుకబడిన వర్గాల స్ఫూర్తిదాత మండల్

హైదరాబాద్,అగస్టు24: వెనుకబడిన వర్గాల స్ఫూర్తిదాత బాబు బిందేశ్వరి ప్రసాద్ మండల్ అని మంత్రి గంగుల కమలాకర్ కొనియాడారు. ఆగస్టు 25న బీపీ మండల్ జయంతి సందర్భంగా.. ఆయన సేవలను స్మరించుకున్నారు. బిహార్‌లో యాదవ వర్గంలో జన్మించి.. సోషిత్ దళ్ అనే పార్టీని వెనుకబడిన, దళిత వర్గాల కోసం స్థాపించి బిహార్‌లో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని నెలకొల్పిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో బీసీలు ఎదుర్కొంటున్న వివక్షను ప్రశ్నించి.. ముఖ్యమంత్రి పీఠాన్ని సైతం వదులుకున్న వెనుకబడిన వర్గాల పక్షపాతి అన్నారు. లోక్‌సభ సభ్యుడిగా జనతా ప్రభుత్వ హయాంలో 1978లో రెండో జాతీయ బీసీ కమిషన్ సభ్యుడిగా, బీసీల స్థితిగతులపై విస్తృత అధ్యయనం చేసి.. 1980 డిసెంబర్‌లో నివేదికను సమర్పించారన్నారు. ఓబీసీ రిజర్వేషన్లు 27శాతం సాధించారని, ఇంకా అనేక సిఫారసులను నేటికీ కేంద్ర ప్రభుత్వాలు అమలు చేయకపోవడం దారుణమన్నారు. నాటికే 55 శాతానికిపైగా బీసీల్లో 3,743 కులాలు ఉన్నాయని సాధికారికంగా చెప్పారని.. బీపీ మండల్ సిఫారసు చేసిన 40అంశాల్లో ముఖ్యమైన జనగణనలో బీసీ కులాల గణన నేటి బీసీ ప్రధానిగా చెప్పుకుంటున్న.. మోదీ ప్రభుత్వం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ మంత్రిత్వశాఖ సైతం ఏర్పాటు చేయాలని, అప్పుడే బీపీ మండల్ వంటి మహనీయుడికి సరైన నివాళి అర్పించినట్లవుతుందన్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీపీ మండల్ స్ఫూర్తితో బీసీల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు కేవలం 19 బీసీ గురుకులాలు ఉంటే వాటిని 262కి పెంచడమే కాక ఈ సంవత్సరమే మరో 48 గురుకులాల ఏర్పాటుతో 310కి పెంచామని గుర్తు చేశారు. నాణ్యమైన విద్యతో పాటు బీసీల ఆత్మగౌరవం ఇనుమడింపచేసేలా వేలకోట్ల విలువైన భూముల్ని హైదరాబాద్ నడిబొడ్డున కేటాయించి నిర్మిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.

## రాజాసింగ్‌ను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయండి

జఉల్లంఘిస్తున్నాయని రాజ్యాంగ మౌలికసూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఎమ్మెల్యేగా రాజాసింగ్ అనర్హుడనేందుకు ఆయన వ్యాఖ్యలే నిదర్శనమని పేర్కొన్నారు. గతంలో రాజాసింగ్ చేసిన



వ్యాఖ్యలకు స్పందించిన ఫిర్యాదులు, పత్రికా కథనాలను లేఖతో జతపర్చడంతో పాటు రాజాసింగ్ తన ప్రవర్తనతో ఇటీవలి అసెంబ్లీ సమావేశాల నుంచి సస్పెండ్ అయినట్లు గుర్తుచేశారు.తన ప్రవర్తన వల్ల ఎమ్మెల్యేగా అర్హత కోల్పోవడంతో పాటు ప్రమాణ స్వీకారానికి విరుద్ధంగా ఉన్నందున రాజ్యాంగంలోని 194వ ఆర్టికల్ ప్రకారం సభా గౌరవ ఉల్లంఘన ధిక్కారం కింద రాజాసింగ్‌పై చర్యలు తీసుకునే అధికారం శాసనసభకు ఉందని సభ నుంచి బహిష్కరించే అధికారాలు ఉన్నాయని లేఖలో మజ్లిస్ పేర్కొంది. వాటన్నింటిని పరిగణలోకి తీసుకొని రాజాసింగ్‌పై బహిష్కరణ ప్రక్రియను ప్రారంభించాలని శాసనసభాపతిని మజ్లిస్ విజ్ఞప్తి చేసింది.



చొప్పదండి మండలంలో ఖాళీ అవుతున్న బీజేపీ. టిఆర్ఎస్ పార్టీలో చేరిన ఆర్నకొండ ఎంపిటీసీ గొల్ల సునంద, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గొల్లగట్టయ్య, బిజెపి యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కాయత సాయి కృష్ణ, అసెంబ్లీ మాజీ ఇంచార్జ్ మొగిలి సారయ్య, గొల్ల వెంకట్ నర్సు, జవాజి శేఖర్ లను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే రవిశంకర్.



మాజీ మంత్రి హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ తండ్రి ఈటల మల్లయ్య (104) మృతి. పూలమాల వేసి నివాళులర్పించిన మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లె బోయిన అశోక్ ముదిరాజ్, కాకతీయ యూనివర్సిటీ ఈసీ మెంబర్ డాక్టర్ గుండాల మదన్ కుమార్, వరంగల్ జిల్లా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు బుస మల్లేశం, పులి రజనీకాంత్, పులి రమేష్, పులి భాస్కర్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం.



కరీంనగర్ పట్టణం కోతి రాంపూర్ శ్రీ పోచమ్మ దేవాలయ పునః ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అపర్ణ



జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి జన్మదినం పురస్కరించుకొని తెరాస నాయకులు మార్కండేయ మందిరం లో ప్రత్యేక పూజలు నిర్వహించగా పాల్గొన్న పద్మశాలి సంఘ అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్, సహాయ కార్యదర్శి భోగ రాజు, డైరెక్టర్ చెట్ పెల్లి గణేష్, భోగ చిన్న జి.ఆర్., ఆడెపు సత్యం, అజ్జు భాయ్, అనిల్, పెండం గంగాధర్, మహేష్, నిఖిల్

## ఘనంగా గాయత్రి హవనం

**జగిత్యాల ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** శ్రీ మద్విరాట్ విశ్వ కర్మ సత్సంగం ఆధ్వర్యంలో శ్రావణ బుధవారం సందర్భముగా లోక కళ్యాణార్థం బుధవారం సత్సంగం ఆవరణలో 11 మంది దంపతులచే వంగల భాస్కర్ గురుస్వామి పర్యవేక్షణలో మహా గాయత్రి హావనం వైభవంగా నిర్వహించారు. మహిళలు అధిక



సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదానం గావించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామీ వంగల భాస్కర్, పాత్రికేయులు టి.వి. సూర్యం, కళాశ్రీ గుండేటి రాజు, జగిత్యాల క్లబ్ సెక్రెటరీ రవీందర్ రెడ్డి, బెజ్జంకి లక్ష్మణ్, బొందుకూరి శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

## 40% వైకల్యం ఉన్న
# ప్రతి వికలాంగుడికి రేషన్ కార్డు ఇవ్వాలి

**జనగామ అగస్టు 24 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలో 40% వైకల్యం ఉన్న ప్రతి వికలాంగునికి జీ.ఓ. 13 ప్రకారం ప్రత్యేక రేషన్ కార్డులు జారీ చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఎన్పీఆర్డీ జనగామ పట్టణ, మండల ఉమ్మడి కమిటీల ఆధ్వర్యంలో సంఘం జిల్లా అధ్యక్షులు పాముకుంట్ల చందు అధ్యక్షతన జనగామ తహసీల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున వికలాంగులతో ధర్నా నిర్వహించి ఈ సందర్భంగా వికలాంగులు తీవ్రంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ రవీందర్ కు అందజేశారు. అనంతరం ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ పాల్గొని మాట్లాడుతూ జనగామ జిల్లాలో ప్రత్యేక రేషన్ కార్డులు లేక వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం జూలై నెలలో జీ.ఓ నెం. 13 జారీ చేసినప్పటికీ జిల్లాలో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు? రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో వికలాంగులకు రేషన్ కార్డుల జారీలో అన్యాయం జరుగుతుందని అన్నారు. 2021లోనే కేంద్ర ప్రభుత్వం వికలాంగులకు ప్రత్యేక రేషన్ కార్డులు జారీ చేయాలని మార్గదర్శకాలు జారీ చేసిందనీ అన్నారు. రేషన్ కార్డుల కోసం అనేక మంది వికలాంగులు ధరఖాస్తు చేసుకున్నారని అన్నారు. కుటుంబ సభ్యులతో సంబంధం లేకుండా వికలాంగులకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు అంత్యోదయ రేషన్ కార్డులు మంజూరు చేయాలని సుప్రీకోర్టు చెప్పినప్పటికీ జిల్లాలో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రద్దు చేసిన అంత్యోదయ రేషన్ కార్డులు పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. మూడవ విడత ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో 26 మంది వికలాంగులున్నారని వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేసి లబ్దిదారులకు వెంటనే అప్పగించాలన్నారు. జనగామ పట్టణ కేంద్రంలో ఇప్పటికే వికలాంగులకు ఇండ్ల కోసం 100 మందితో లిస్ట్ ఇచ్చామని వారందరితో మోడల్ కాలనీ ఇండ్ల నిర్మాణం చేయాలని అన్నారు. పట్టణంలో పట్టణ ఉపాధిహామీ పథకం ప్రవేశ పెట్టాలని తెలిపారు. జనగామ తహసీల్దార్ కార్యాలయంలోకి వికలాంగులు రావటానికి ర్యాంపు ఏర్పాటు చేయాలని అనేక సార్లు చెప్పినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమని, ఇప్పటికైనా ర్యాంపు ఏర్పాటు చేయకపోతే వికలాంగులకు ప్రవేశం లేదనే బోర్డు తగిలిస్తామని హెచ్చరించారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. చట్టం అమలు కోసం రాష్ట్ర వ్యాపిత ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల నాయకులు బండవరం శ్రీదేవి, ఇట్టబోయిన మధు, మాలోతు రాజ్ కుమార్, నామాల రాజు, ఒంట్రు శ్రీశైలం, గొలుసులు లక్ష్మి, రావుల శ్రీనివాస్, ఎం.డి. గౌసియా, ఎం.డి. మైమోద్దీన్, రాధిక, పద్మ, వరలక్ష్మి, అరుణ, రజిత, జ్యోతి, రేణుక, అంజమ్మ, యాదయ్య, ఎం.డి. పాషా తదితరులు పాల్గొన్నారు.




## సురేష్ రాథోడ్ ఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తు జరపాలి

**జనగామ ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** బాసర ట్రిపుల్ ఐటీ లో ఇంజనీరింగ్ చదువుతున్న నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం, ఖిల్లా డిచ్ పల్లి తండాకు చెందిన గిరిజన విద్యార్థి సురేష్ రాథోడ్ ఆత్మహత్యపై సిట్టింగ్ జర్జీ తో సమగ్ర దర్యాప్తు జరిపించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా బాసర ట్రిపుల్ టీలో కనీస సౌకర్యాలు లేవని విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులపై గత కొంతకాలంగా పోలీసుల వేధింపులకు గురిచేస్తున్నారని, అందులో భాగంగానే సురేష్ రాథోడ్ ను కూడా పోలీసులు తీవ్రంగా వేధించారని, కేసులు పెడతామని బెదిరించడం వల్లనే సురేష్ రాథోడ్ ఆత్మహత్య చేసుకున్నాడని వారి తల్లిదండ్రులు ఆరోపించారు. ఇటువంటి నేపథ్యంలో అనుమానాల నివృత్తి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాన్ని కేవలం ప్రేమ, ఇతర కారణాలను చూపి కేసును నీరు గార్చే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వ సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికి తీసి, దోషులను కఠినంగా శిక్షించాలని, వారి కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నదని అన్నారు.




## సిద్దెంకిలో బర్త్డే ట్రీ ఫౌండేషన్ ఆవిర్భావం

**జనగామ ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి చెట్లు పెంచాలనే లక్ష్యంతో బుధవారం జనగామ మండలం సిద్దెంకి గ్రామంలో బర్త్ డే ట్రీ ఫౌండేషన్ ఆవిర్భవించింది. పౌండేషన్ కన్వీనర్ పిన్నింటి ఉదయ్ కుమార్ తన పుట్టినరోజు సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాలలో ఐదు మొక్కలు నాటి ఫౌండేషన్ కార్యక్రమాలు ప్రారంబించారు. అనంతరం 10 వ తరగతి విద్యార్థులకు నోటు బుక్స్,పెన్నులు అందజేసారు. బర్త్ డే ట్రీ ఫౌండేషన్ జనగామ జిల్లా అధ్యక్షుడు అయిలా సోమనర్సింహా చారి ఉదయ్ కుమార్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సోమనర్సింహచారి మాట్లాడుతూ.... ప్రతీ ఒక్కరూ తమ పుట్టినరోజున మొక్కలు నాటి జనగామ జిల్లా హరితహార జిల్లాగా గర్తింపు పొందాలని ఆకాంక్షించారు. పెంబర్తి లో ప్రారంభించిన బర్త్ డే ట్రీ ఫౌండేషన్ జిల్లా వ్యాప్తంగా విస్తరిస్తోందని చారి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ్ కుమార్ ,జి. రాకెట్ బాబు, శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఉపేందర్, వార్డు సభ్యుడు సురేష్, నాయకులు సిద్దులు, బిజ్జ రమేష్, అశోక్, వినయ్, శివ తదితరులు పాల్గొన్నారు.



## అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**రఘునాథపల్లి ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** మండల కేంద్రమైన రఘునాథ పల్లి శ్రీ మహాదేవ స్వామి దేవాలయ సమీపంలో నూతనంగా చేపట్టిన శ్రీ అభయ ఆంజనేయస్వామి విగ్ర ప్రతిష్టను బుధవారం వైభవంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు, అప్పయ్య శాస్త్రి నేపథ్యంలో ఆలయ అర్చకులు పిండిపోలు శ్రీనివాస్ శర్మ ప్రత్యేక పూజలు అర్చన అభిషేకాలు, హెూమాలు జరిపారు. అనంతరం అర్చకులు శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టను జరిపారు. విగ్రహ ప్రతిష్ట దాత బచ్చు చిరంజీవి బాలేశ్వరి దంపతులు వారి కుమారుడు బచ్చు శ్రీదర్ ప్రియాంక దంపతులు వారి కుటుంబ సభ్యులు హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వీరేందర్. స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్ గుప్తా, శ్రీ మహాదేవ స్వామి దేవాలయం చైర్మన్ కూరేళ్ల పెద్ద ఉపేందర్ గుప్తా, కూరెళ్ల వేద కుమార్ దంపతులు, కూరెల్లి వినయ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, పాత్రికేయులు చింతకింది కృష్ణమూర్తి, ప్రముఖ వ్యాపారవేత్తలు,



ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి శంకర్ లింగం, బచ్చు శ్రీనివాస్ తమ్ములపల్లి, సోమేశ్వర్, లగిశెట్టి లింగయ్య, కాసం సుకుమార్ గుప్తా, కూరేళ్ల చిన్న ఉపేందర్, గందె రవిందర్ గందె వీరయ్య, నాగరాజు, సంతోష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## బీసీ ఐక్యవేదిక కన్వీనర్ ఆసర్ల సుభాష్ని అభినందించిన సేవెల్లి సంపత్

**జనగామ ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో బుధవారం బీసీ ఐక్యవేదిక కార్యాలయంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సేవలు సంపత్ బీసీ ఐక్యవేదిక జనగామ జిల్లా కన్వీనర్ గా ఎంపికైన ఆసర్ల సుభాష్ ని కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా సేవెల్లి సంపత్ మాట్లాడుతూ.... జనగామ జిల్లా అంటేనే బీసీల చైతన్యానికి ప్రతి రూపమని, ప్రస్తుతం బీసీలకు రాజకీయంగా తీవ్ర అన్యాయం జరుగుతుందని, బిసి ఐక్యవేదిక నుండి బీసీలకు అండగా నిలబడి పోరాటాలు చేయాలని సుభాష్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మంగళంపల్లి రాజు, గన్ను కార్తిక్, దడిగ సందీప్, కొండ్ర ప్రవీణ్, నల్ల రాహుల్ , శ్రీహరి పాల్గొన్నారు.





జగిత్యాల పట్టణ మహిళ సమైక్య ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి జన్మదినం పురస్కరించుకొని మెప్మా పట్టణ సమైక్య భవనంలో సమైక్య అధ్యక్షురాలు అరుణ కేక్ కట్ చేసి చైర్పర్సన్ జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించగా పాల్గొన్న డిఎంసీ సునీత, టీఎంసీ రజిత, సిఓపి లు తదితరులు

## మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ అరెస్టు

**కరీంనగర్ ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో నామోదు 188, 171, 505 సెక్షన్స్ అయిన ఒక కేసులో



నగర మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ను ఒకటోవ టౌన్ పోలీసులు అరెస్టు చేసి ఒకటోవ పోలిస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ.... గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేసిన సమయంలో తన పైన అక్రమంగా కేసులు నమోదు చేశారని ఆరోపించారు. అదే ఎన్నికల్లో నపై పోటీచేసిన అభ్యర్థులు కూడ అన్ని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై నేను కూడ గతంలో పిర్యాదు చేసినప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు తానే స్వయంగా అధికారుల దృష్టికి తీసుకుపోయిన వారు స్పందించడం లేదని ప్రశ్నించిన రవీందర్ సింగ్ అన్నారు. ఈ రోజు నాపైన ఏవిధంగా కేసు నమోదు చేసినారో నేను ఇచ్చిన పిర్యాదు ఆధారంగా మూడు రోజుల్లో వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాను అన్నారు. ఒకవేళ పోలిస్ అధికారులు చర్యలు తీసుకోకుంటే హైకోర్టును ఆశ్రయిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ సాదవేణి శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కెమసారం తిరుపతి, గుర్రం అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

## పాత్రికేయులను సన్మానించిన జడ్పిటిసి జాదవ్ అశ్విని

**రాయికల్ ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** మండలంలోని ప్రెస్ క్లబ్



సభ్యులు బుధవారం జడ్పిటిసి జాదవ్ అశ్విని ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పాత్రికేయులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన జడ్పిటిసి శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ తో చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అనుపురం లింబాద్రిగౌడ్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి రఘుపతిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి భీమరాజు సభ్యులు కృష్ణారెడ్డి, జితేందర్ పాల్గొన్నారు.

## అరెస్టులను నిరసిస్తూ బిజెపి నాయకుల మౌన దీక్ష

**కోరుట్ల టౌన్ ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** బిజెపి నాయకులపై దాడులను ఖండిస్తూ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన మౌన దీక్షకు మద్దతుగా బుధవారం పట్టణంలో బిజెపి నాయకులు దీక్షను చేపట్టారు. పట్టణ కేంద్రంలోని పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట బిజెపి పట్టణ, మండలశాఖ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పార్టీ కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి మౌన దీక్షను చేపట్టారు.



రాష్ట్రంలో బిజెపికి వస్తున్న ఆదరణ చూడలేక అక్రమ అరెస్టులు, దాడులు చేస్తున్నారని కౌన్సిలర్ మాదవేని నరేష్, సుధవేని మహేష్ లు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆకుల రంజిత్, ఉపాధ్యక్షుడు బింగి వెంకటేష్, కౌన్సిలర్ అల్లెంల రాజా మురళి, సదిగే మహేష్, కలాల సాయి చంద, రాచమడుగు శ్రీనివాసరావు, సాగర్, కంతం శ్రీను తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజా మంటలు



## తెలంగాణలో అలజడులకు
# కేసీఆర్ ప్లాన్

సృష్టించే ప్రయత్నం చేసినా.. ముగింపు సభను విజయవంతం చేసి తీరుతామన్నారు. టీఆర్ఎస్ సర్కారు నిర్బంధాలకు నిరసనగా ఇవాళ ఉదయం 11 నుంచి 1 గంటల వరకు నిర్వహించిన దీక్షను విజయవంతం చేసినందుకు పార్టీ శ్రేణులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఆలంపూర్, దేవరుప్పులలో ప్రజలు తిరగబడ్డా టీఆర్ఎస్ సర్కారులో మార్పు రాలేదని.. ఇక సర్కారును మార్చడమే మేలని చెప్పారు. హైదరాబాద్ లో ఎక్కడ ఐటీ దాడులు చేసినా టీఆర్ఎస్ లీడర్ల పేర్లే బయటికొస్తున్నయ్. దీన్ని బట్టి వాళ్ల అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. వాళ్లు చేయని దందా అంటూ ఏదీ లేదు. ఇసుక దందా.. లిక్కర్ దందా.. డ్రగ్స్ దందా.. ల్యాండ్ దందా, పత్తాల దందాలలో ప్రతీచోటా టీఆర్ఎస్ లీడర్ల జాడ కనిపిస్తోంది. ఇంకా ఏమైనా దందాలున్నా వాటిలో వాళ్ల పేర్లే బయటపడతయ్ అని బండి సంజయ్ ఆరోపించారు. అడ్డగోలుగా కేసీఆర్ కుటుంబం సంపాదిస్తున్న సంపాదన గురించే తాము ప్రశ్నిస్తున్నమని తెలిపారు. కుటుంబ పాలన ఎంత ప్రమాదకరమో.. డైనింగ్ టేబుల్ నిర్ణయాల వల్ల ఎలాంటి ఇబ్బంది కలుగుతుందో ఇప్పుడు ప్రజలకు తెలిసి వస్తోందని ఆయన కామెంట్ చేశారు.

భాజపా నేతల అక్రమంగా అరెస్టులను ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన దీక్షలు ప్రారంభమయ్యాయి. కరీంనగర్‌లోని తన నివాసం వద్దనే బండి సంజయ్ నిరసన దీక్షలో పాల్గొన్నారు. భాజపా నేతలను అక్రమంగా అరెస్టులు చేస్తూ నిర్బంధాలకు గురిచేస్తోందని భాజపా నేతలు రాష్ట్రవ్యాప్తంగా నిరసన దీక్షలు చేపట్టారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు జిల్లా, మండల కేంద్రాల్లో దీక్షలు ఇవి కొనసాగాయి. తెరాస ప్రభుత్వం అక్రమ అరెస్టులు, అరాచక దాడులు, నిరంకుశ నిర్బంధాలకు పాల్పడుతోందని భాజపా ఆరోపిస్తోంది. 'దిల్లీ లిక్కర్ కుంభకోణం విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె కవితపై ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మరలించడానికే తనను అరెస్టు చేశారని ఆయన ఆరోపించారు. ఈ విషయం తెలంగాణ ప్రజలందరికి అర్థమయింది. ఎన్ని నిర్బంధాలకు గురిచేసినా ప్రజాసంగ్రామ యాత్రను కొనసాగించిన తీరుతానని అన్నారు. దాంతో పాటు ఈ నెల 27న హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో రెండు గంటలకు భారీ బహిరంగ సభను కూడా నిర్వహిస్తామని బండి సంజయ్ అన్నారు. మరోవైపు హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలోనూ పలువురు ముఖ్యనేతలు నిరసన దీక్షకు దిగారు. ఆ పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్, మాజీ ఎంపీలు విజయశాంతి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, సినీనటి జీవితా రాజశేఖర్, భాజపా జాతీయ కార్యవర్గ సభ్యులు, ఆ పార్టీ రాష్ట్ర పదాధికారులు పాల్గొన్నారు. ప్రజాసంగ్రామ యాత్రకు ప్రజల నుంచి స్పందన చూసి జీర్ణించుకోలేక ముఖ్యమంత్రి కేసీఆర్ అడ్డుకునే చర్యలు దిగుతున్నారని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రమేయం బయటపడుతుందనే ప్రజా సంగ్రామ యాత్రను అడ్డుకుంటున్నారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో కవితకు సంబంధం లేదని నిరూపించుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందని చెప్పారు. కవితకు లిక్కర్ స్కాంలో సంబంధం లేకపోతే కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కరీంనగర్‌లోని తన ఇంట్లో నిరసన దీక్ష చేపట్టిన బండి సంజయ్..అంతకుముందు జ్యోతినగర్‌లోని మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజా సంగ్రామ యాత్ర ఆపే ప్రసక్తే లేదని బండి సంజయ్ స్పష్టం చేశారు. ప్రజా సంగ్రామ యాత్ర తప్పకుండా కొనసాగుతుందని చెప్పారు. షెడ్యూల్ ప్రకారమే ఈ నెల 27న వరంగల్‌లో ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభ ఉంటుందన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఈ బహిరంగ సభలో పాల్గొంటారని వెల్లడించారు. బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఎంపి సోయం బాపూరావు తదితరులు పాల్గొన్నారు.

## కవిత పరువుకు నష్టం కలిగించేలా చర్యలు
### సిటీ సివిల్‌కోర్టు మధ్యంతర ఉత్తర్వులు

హైదరాబాద్,అగస్టు24: దేశ రాజధానిలో మద్యం విధానానికి సంబంధించిన అంశంలో తనపై నిరాధార ఆరోపణలు చేశారంటూ దిల్లీకి చెందిన భాజపా ఎంపీ పర్వేశ్‌వర్మ, మాజీ ఎమ్మెల్యే మజుందర్ సిర్సాలపై తెరాస ఎమ్మెల్సీ



కల్వకుంట్ల కవిత పరువు నష్టం దావా వేసారు. ఆమె మంగళవారం హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు 9వ చీఫ్ జడ్జి ముందు ఇంజక్షన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆమె పిటిషన్‌పై విచారణ జరిపిన సిటీ సివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.ఎమ్మెల్సీ కవిత పరువుకు నష్టం కలిగేలా వ్యాఖ్యలు చేయొద్దని ఎంపీ పర్వేశ్‌వర్మ, మాజీ ఎమ్మెల్యే మజుందర్ సిర్సాలను కోర్టు ఆదేశించింది. సభలు, మీడియా, సామాజిక మాధ్యమాల్లో నిరాధార ఆరోపణలు చేయొద్దని పేర్కొంటూ పర్వేశ్‌వర్మ, మజుందర్‌కు కోర్టు నోటీసులు జారీ చేసింది. విచారణను న్యాయస్థానం సెప్టెంబరు 13కు వాయిదా వేసింది.

## పెట్రో ధరలు వెంటనే
# తగ్గించాలి



గుంజి, కార్పోరేట్ల రుణాల మాఫీకి వాడుకుంటున్నదని కేటీఆర్ పేర్కొన్నారు. చట్టాన్ని మార్చుకుని మరీ సెస్సులు, సుంకాల పేరుతో భారీగా దోపిడీ చేస్తున్నదని ÷ర్ అయ్యారు. ఆ నెపాన్ని రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటిదాకా పెట్రోల్ పైన ఒక్క రూపాయి అదనపు పన్ను వేయని తెలంగాణ లాంటి రాష్ట్ర ప్రభుత్వాలపైకి నెడుతున్నదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన కొండంత ధరలను నామ మాత్రంగా తగ్గించి, పేదల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నదని, ఇది ముమ్మమాటికీ నయవంచనకు పరాకాష్టనే అని కేటీఆర్ అన్నారు. దేశంలో ఏర్పడిన దుర్భర ద్రవ్యోల్బణ పరిస్థితులు, కరోనా సంక్షోభ నేపథ్యంలో పెట్రో ధరలను వెంటనే తగ్గించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తన అసమర్థ విధానాలు, పరిపాలనతో దేశ ప్రజలను దోపిడీ చేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇప్పటికైనా పెట్రో పన్నుభారం నుంచి భారత దేశ ప్రజలకు కాస్తయినా విముక్తి కలిగించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రపంచ మార్కెట్లో ముడి చమురు ధరలు వంద డాలర్లకు కన్నా దిగువకు భారీగా తగ్గుతున్నా, ఇప్పటిదాకా కేంద్ర ప్రభుత్వం ఆమేరకు పెట్రో భారాన్ని ప్రజలపై తగ్గించేందుకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. మోదీ నాయకత్వంలోని కేంద్రం, పెట్రో ధరల పెరుగుదలకు అంతర్జాతీయ ముడిచమురు ధరలు కారణమంటూ చేస్తున్న వాదనలో డొల్లతనం ఇప్పుడు మరోసారి బయటపడుతున్నదన్నారు కేటీఆర్. మోదీ అధికారం లోకి వచ్చినప్పటి నుంచి బ్యారెల్ ముడి చమురు ధర భారీగా తగ్గుతూనే వచ్చిందని, కానీ ఘనమైన మోదీ పాలనలో, దేశంలో పెట్రో రేట్లు మాత్రం పెరుగుతూ పోయాయన్నారు. రేట్లు పెంచిన ప్రతిసారి అంతర్జాతీయ ముడి చమురు ధరలను బూచీగా చూపడం అలవాటుగా మారిందని మండిపడ్డారు. అంతర్జాతీయంగా బ్యారెల్ ముడిచమురు ధర తగ్గితే ఆ ప్రయోజనం ఎక్కడ దేశ ప్రజలకు ఇవ్వాల్సి వస్తుందేమోనన్న కుటిల అలోచనతో మోదీ ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను, సెస్సులను భారీగా పెంచుతున్నదని తెలిపారు.

2014 నుంచి ఇప్పటిదాకా పెంచడమే తప్ప తగ్గించడం తెలియదన్నట్టుగా పెట్రో ధరలను మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం పదులసార్లు పెంచిందని కేటీఆర్ తెలిపారు. కార్పోరేట్లకు పాదసేవ చేస్తూ, జాతి సంపదను అప్పనంగా వారికి కట్టబెడుతూ, దేశంలోని ఒక్కో వ్యవస్థను కబళిస్తూ మోదీ సర్కార్ జనాలను పీక్కుతింటున్నదన్నారు. ఇప్పటివరకు పెట్రో పన్నులు, సెస్సుల రూపంలో రూ. 26 లక్షల కోట్లకు పైగా జనం జేబుల నుంచి దౌర్జన్యంగా దోచుకున్న మోదీ ప్రభుత్వం, మరోవైపు బ్యాంకుల నుంచి కార్పోరేట్ బడాబాబులు తీసుకున్న రుణాలను మాఫీ చేయడానికి ఆ మొత్తాన్ని ఉపయోగిస్తున్నదన్నారు. మోదీ ప్రేమ కార్పోరేట్ కంపెనీలపైననే కానీ, కాయ కష్టం చేసుకునే దిగువ, మధ్యతరగతి వారిపై కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. పెట్రో రేట్ల పెరుగుదల అనాటి కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే అని అధికారంలోకి రాకముందు గొంతు చించుకున్న నరేంద్రమోదీ, ఇప్పుడు ధరల పెరుగుదలను ఆపడంలో తాను ఘోరంగా విఫలం అయ్యారని ఒప్పుకుంటారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. 2014లో మోదీ సర్కారు ఏర్పాటైనప్పుడు బ్యారెల్ ముడిచమురు ధర దాదాపు 110 డాలర్లుగా ఉండేదని, 2015 జనవరి నాటికి అది 50 డాలర్లకు, 2016 జనవరిలో అయితే 27 డాలర్లకు పడిపోయిందన్నారు. ఇక 2020లో కరోనా లాక్‌డౌన్ అప్పుడు బ్యారెల్ ముడిచమురు ధర ఏకంగా 11 డాలర్లకు సైతం పడిపోయిందన్నారు. కానీ దేశంలో మాత్రం మోదీ ప్రభుత్వం ఏనాడు పెట్రో ధరలను ఆ మేరకు తగ్గించిన పాపాన పోలేదన్నారు. కేంద్ర సంస్థల గణాంకాల ప్రకారం అధికారంలోకి వచ్చిన తొలి మూడేళ్లు 2014 మే నుంచి 2017 సెప్టెంబరు మధ్యనే పెట్రోల్‌పై ఎక్సైజ్ డ్యూటీ 54 శాతం పెరిగితే, డీజిల్ మీద ఏకంగా 154 శాతం పెరిగిందని కేటీఆర్ తెలిపారు. పెట్రో ధరలను పెంచి ప్రజల నుంచి భారీగా ఆదాయాన్ని గుంజిన మోదీ సర్కార్, దాన్ని మరింత పెంచుకునేందుకు బరితెగించిందన్నారు కేటీఆర్. 2020 వరకు పెట్రోల్, డిజీల్ పై ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకాన్ని గరిష్టంగా పెంచుకోవడానికి వీలుగా 2020 మార్చిలో చట్ట సవరణ సైతం చేసిందన్నారు. ప్రజలపై భారం వేసేందుకు చట్టాన్ని సైతం సవరించిన ప్రజా వ్యతిరేక ప్రభుత్వం ప్రధానమంత్రి మోదీదని కేటీఆర్ మండిపడ్డారు. కోవిడ్ మహమ్మారితో ఓ వైపు దేశ ప్రజలు ఆర్థికంగా చితికిపోయి ఉన్న సమయంలో కనీస కనికరం లేకుండా మోదీ సర్కార్ ఎక్సైజ్ సుంకాన్ని పెంచుకుంటూ పోయిందన్నారు. ఒక అంచనా ప్రకారం 2020 నాటికే మోదీ సర్కారు ఒక్క ఎక్సైజ్ డ్యూటీ రూపంలోనే సుమారు రూ. 14 లక్షల కోట్లను ప్రజల నుంచి ముక్కుపిండి వసూలు చేసిందన్నారు. సెస్సులు, పన్నుల రూపంలో ఇప్పటిదాకా మెత్తం రూ. 26 లక్షల కోట్లను ప్రజల నుంచి గుంజిన దగాకోరు ప్రభుత్వం మోదీదని కేటీఆర్ మండిపడ్డారు. ఇక కేంద్రం పెంచిన ఎక్సైజ్ డ్యూటీ నుంచి రాష్ట్రాలకు వచ్చేదే చాలా తక్కువన్న కేటీఆర్, రాష్ట్రాలు ఆర్థికంగా బలహీన పడాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న మోదీ సర్కార్, పన్నుల రూపంలో కాకుండా సెస్సుల రూపంలోనే ఎక్కువగా పెట్రో రేట్లను పెంచిందని కేటీఆర్ తెలిపారు. సెస్సుల రూపంలో ప్రజల నుంచి భారీగా వసూలు చేస్తూ తన ఖజానా నింపుకుంటుందని కేటీఆర్ అరోపించారు. కేంద్ర సెస్సులు కాకుండా విధించిన ఒక్క పెట్రో సుంకాలను పూర్తిగా ఎత్తేస్తే ప్రతి లీటర్ పైనా ప్రజలకు దాదాపుగా రూ. 30 వరకు ఉపశమనం లభిస్తుందని కేటీఆర్ అన్నారు. పెట్రో రేట్లు పెరిగితే అటోమెటిక్ గా రవాణా ఖర్చులు కూడా పెరుగుతున్నాయని, అడ్డూ అదుపు లేకుండా మోదీ సర్కార్ పెంచిన పెట్రో రేట్లతో నిత్యావసరాల ధరలు పెరిగి దేశ చరిత్రలోనే అత్యధికంగా ద్రవ్యోల్బణం నమోదవుతున్న పరిస్థితులు నెలకొన్నాయి అన్నారు. పేదోడు దేన్నీ కొనలేకపోతున్నాడని, మధ్యతరగతి బ్జడెట్ తలకిందులైందని, పేద, మధ్యతరగతి వర్గాల పరిస్దితులు పూర్తిగా దిగజారిపోయాని కేటీఆర్ అవేదన వ్యక్తం చేశారు. ఇవన్నీ తెలిసి కూడా ప్రజల పట్ల కనికరంలేని ప్రధాని మోదీ పెట్రో ధరలు తగ్గించడం లేదన్నారు. పైగా సెస్సులు, సుంకాల పేరుతో దోపిడీ చేస్తూనే, అ నెపాన్ని రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటిదాకా పెట్రోల్ పైన ఒక్క రూపాయి అదనపు పన్ను వేయని తెలంగాణ లాంటి రాష్ట్ర ప్రభుత్వాలపైకి నెడుతూ, పేదల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నదని, ఇది నయవంచనకు పరాకాష్ట అన్నారు. ప్రస్తుతం ముడి చమురు బ్యారల్ ధర 95 డాలర్లకు తగ్గినా, పెట్రో రేట్లను తగ్గించడం లేదనని కేటీఆర్ తెలిపారు. ప్రస్తుతం దేశ ప్రజలు ఎదుర్కొంటున్న దుర్భరమైన ద్రవ్యోల్బణ పరిస్థితులు, కరోనా, లాక్ డౌన్, కేంద్ర ప్రభుత్వ విఫల విధానాల ఫలితంగా ఉపాధులు కోల్పోయిన ఉన్న నేపథ్యంలో వెంటనే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పైన ఉన్న అన్ని రకాల సెస్సులను రద్దు చేసి పెట్రో ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.

## మధ్యప్రదేశలో ఓబీసీలకు న్యాయపరంగా రిజర్వేషన్లు
### మధ్యప్రదేశ్ ఓబీసీ సంక్షేమ కమిషన్‌తో తెలంగాణ బీసీ కమిషన్ భేటి

భోపాల్ ఆగస్ట్ 24 (ప్రజా మంటలు) : ఓబీసీల విషయంలో సుప్రీంకోర్టు సూచించిన "ట్రిపుల్‌టెస్ట్"కు అనుగుణంగా మధ్యప్రదేశ్ ఓబీసీ సంక్షేమ కమిషన్ అక్కడి ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలోని అంశాలపై తెలంగాణ బీసీ కమిషన్ సభయుయలకు, నివేదికలోని ప్రాతిపదికలు, కొలమానాలు, మార్గదర్శకాలు, అవలంబించిన పద్దతులు, నివేదిక ద్వారా



ఎదుర్కొన్న న్యాయపరమైన సమస్యలను ఎలా అదిగమించారో, లోతుగా వివరాలను తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డా. వకుళాభరణం కఅష్ణమోహన్ రావు సారధ్యంలోని బఅందానికి మధ్యప్రదేశ్ రాష్ట్ర ఓబీసీ కమీషన్ చైర్మన్ గౌరి శంకర్ బిసేన్. అధికారులు వివరించారు.

సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ప్రత్యేకంగా ఈ పని నిమిత్తం నియమింపబడిన కమిషన్ శాస్త్రీయ పద్ధతిలో సేకరించిన గణాంకాలు, పరిణామాత్మక సమాచారం(క్వాంటిఫయబుల్ డాటా) కలిగి ఉన్న రాష్ట్రాలు మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు అమలు చేసుకునే వీలుంది. ఈ నేపథ్యంగా గౌరీశంకర్ బిసేన్ ఆధ్వర్యంలోని ఓబీసీ సంక్షేమ కమిషన్ అందుకు అనుగుణంగా దేశంలోనే తొలిసారిగా నివేదికను సమర్పించి సఫలీకఅతం అయ్యింది. కాగా ఈ కమిషన్ ఇచ్చిన తొలి నివేదిక ఉన్నత న్యాయ స్థానంలో వీగిపోయింది. తర్వాత 12, మే 2022న సమర్పించిన రెండవ నివేదికతో సుప్రీంకోర్టు అనుమతి లభించింది. దీంతో మధ్యప్రదేశ్‌లో గత జూల్కెమాసంలో 27% బీసీ రిజర్వేషన్లను అమలుచేస్తూ అక్కడి



ప్రభుత్వం ఎన్నికలను పూర్తిచేసుకుంది. దేశంలో సుప్రీంకోర్టు తీర్పు దరిమిలా అన్ని రాష్ట్రాలలో స్థానిక సంస్థల ఎన్నికలలో "బీసీ రిజర్వేషన్లు" అమలుచేయాలంటే సుప్రీం కోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా లెక్కలు తేల్చి, బీసీ రిజర్వేషన్లు ఎంతశాతం అమలు చేయాలో శాస్త్రీయంగా నిర్ణయించాల్సి ఉంటుంది.

తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు,వచ్చే మూడు రోజులు బీసీ సంక్షేమ శాఖ, గ్రామీణాభివఅద్ధిశాఖ ఉన్నతాధికారులతో సమావేశమవుతారు. ఇక్కడి ఓబీసీ కమిషన్ నిర్వహించిన సమాచార సేకరణ పద్ధతులలో భాగంగా పలు ప్రాంతాలలో క్షేత్ర పర్యటన చేస్తారు. అక్కడి కమిషన్‌తో సమావేశమైన సందర్భంగా కమిషన్ చైర్మన్ గౌరీశంకర్ బిసేన్, తెలంగాణ చైర్మన్ డా. వకుళాభరణం కఅష్ణమోహన్‌ను, సభ్యులను శాలువా కప్పి, బోకేలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

## మత ఘర్షణలు సృష్టించాలని చూస్తున్నారు
### ప్రశాంతంగా ఉండడం వారికి ఇష్టం లేదు
### బిజెపి తీరుపై మండిపడ్డ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్,అగస్టు24: టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం కష్టపడి పనిచేస్తుంటే కొన్ని మతతత్వ శక్తులు మత ఘర్షణలు సృష్టించాలని ప్రయత్నిస్తున్నాయని రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్



పట్టణంలో కొందరు మత ఘర్షణలు సృష్టించాలని కోరుకుంటున్నారని, ఇక్కడి ప్రజలు ప్రశాంతంగా ఉండటం వారికి ఇష్టం లేదని మంత్రి తెలిపారు. పార్టీలకు అతీతంగా పట్టణాన్ని ప్రశాంతంగా ఉండేలా చూసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ పట్టణ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు పలువురు మహిళలతో పాటు సుమారు 200 మంది టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ? ప్రతిపక్ష పార్టీలది పదవులు అమ్ముకునే సంస్కృతి అని విమర్శించారు. టీఆర్ఎస్ పార్టీలో కష్టపడే వారికే పదవులు వరిస్తాయన్నారు. పనిచేసే ప్రభుత్వానికి అందరూ అండగా నిలబడాలని ఆయన కోరారు. ఒకప్పుడు మహబూబ్‌నగర్‌లోని హనుమాన్ పుర, పాత పాలమూరు వీరన్నపేట, గణెళిష్ నగర్ లాంటి ప్రాంతాల్లో తాగునీటి కోసం ప్రజలు అనేక కష్టాలు పడ్డారని మంత్రి గుర్తు చేశారు. 70 ఏండ్లుగా అధికారం అనుభవించిన నాయకులు స్థానిక సమస్యలను పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత తాగునీరు, విద్య, వైద్యంతో సహా సమస్యలన్నింటినీ తీర్చడంతో ప్రజలకు ప్రభుత్వంపై భరోసా ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొరమోని నర్సింహులు, వైస్ చైర్మన్ గణెళిష్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, ప్రధాన కార్యదర్శి వినోద్, కౌన్సిలర్లు మునీర్ కట్టా రవి కిషన్ రెడ్డి, నాయకులు జీవన్ కుమార్, చిన్న, సుభాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంకా గాంధీతో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భేటీ

హైదరాబాద్,అగస్టు24: కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీతో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. ఈ భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. తెలంగాణలో పార్టీని ఎలా పటిష్టం చేయాలన్న అంశంపై ఆమెతో చర్చించానని చెప్పారు. ఒక ఫంక్షన్ కారణంగా మొన్న నిర్వహించిన సమావేశానికి తాను హాజరు కాలేకపోయానని ఆమెకు వివరించానన్నారు. ఇప్పుడు తన కోసం ప్రత్యేకంగా సమయం ఇచ్చి, చాలా విషయాలు సుదీర్ఘంగా చర్చించారన్నారు. ఈ చర్చలో భాగంగా తాను కొన్ని సలహాలు ఇచ్చానని, ఆమె కూడా టీమ్ వర్క్‌తో నేతలందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారన్నారు. ఏ సమస్య ఉన్నా, తన దగ్గరకు రమ్మని ప్రియాంకా గాంధీ చెప్పారన్నారు. ప్రస్తుతం తాను 10 రోజుల పాటు అందుబాటులో ఉండనని, ఆ తర్వాత పూర్తిస్థాయిలో అందుబాటులోనే ఉంటానని ఆమె తెలిపారన్నారు. భారత్ జోడో యాత్ర సహా రాష్ట్ర పరిస్థితుల గురించి కూడా ఈ భేటీలో అర్థవంతంగా చర్చ జరిగిందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కాగా.. ఢిల్లీలో జరిగిన కోర్ కమిటీ సమావేశం తర్వాత హైదరాబాద్ తిరిగొచ్చాక కాంగ్రెస్ పార్టీ తీరుపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే! 30 సంవత్సరాలుగా పార్టీలో పని చేస్తున్నప్పటికీ.. పార్టీ తనకు తగిన గుర్తింపు ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీని సర్వనాశనం

## ఇది జూటేబాజ్ బీజేపీ పార్టీ
### పేదల్ని ముంచుతోన్న బీజేపీ
### మరోసారి బీజేపీపై ధ్వజమెత్తిన మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,అగస్టు24:తెలంగాణ మంత్రి హరీష్ రావు మరోసారి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీజేపీ వాళ్లు మస్తు మాట్లాడుతారని.. గతంలో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ నాయకులు దోచుకుంటే, ఇప్పుడు బీజేపీ పెద్దలకు పెట్టి పేదల్ని ముంచుతోందన్నారు. మెదక్ జిల్లాలోని పిల్లి కొట్టాలలో 564 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసిన హరీష్ రావు.. ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. దేశంలో ఎవ్వరు ఇలా ఇల్లులు కట్టి పేదలకు ఇవ్వలేదని, పేదలకు ఇల్లు ఇచ్చింది ఒక్క సీఎం కేసీఆర్ మాత్రమేనని అన్నారు. గతంలో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ నాయకులు భారీ మొత్తం దోచేసుకున్నారని ఆరోపించిన ఆయన.. అప్పట్లో పేదోళ్లకు ఇల్లు రాలేదు కానీ, కాంగ్రెస్ వాళ్లు మాత్రం పెద్ద పెద్ద ఇల్లు కట్టుకున్నారని విమర్శించారు. బీజేపీ వాళ్లు సైతం ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని హరీష్ రావు మండిపడ్డారు. బీజేపీ ఉచితాలు



బంద్ చేయమంటోందని.. ఉచితాలు బంద్ చేయమన్న ఆ బీజేపీని మనం రద్దు చేయాలని పిలుపునిచ్చారు. పెద్దలకు పెట్టేవాళ్లెవరో, పేదలకు పెట్టె వెళ్లేవారు ఆలోచించాలన్నారు. ఒకడు హిందు-ముస్లిం కొట్లాట పెట్టి.. ఓట్లు కొట్టుకోవాలని చూస్తాడని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యవహారంపై సెటైర్లు వేశారు. వాళ్లను కోసిన, మనకు కోసినా వచ్చేది రక్తమేనని కౌంటర్ వేశారు. ఏడాదికి 2 కోట్లు ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన బీజేపీ.. ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలిచ్చిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్ ధర పెంచిన బీజేపీ.. మీ బ్యాంక్‌లో డబ్బులు వేస్తామని చెప్పి, ఇప్పుడు సబ్సిడీ ఎత్తేసిందని అన్నారు. ఇది జూటేబాజ్ బిజెపి పార్టీ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. 10 లక్షల కోట్లు కంపెనీకి మాఫీ చేసే బీజేపీ.. సబ్సిడీ మీద గ్యాస్ సిలిండర్ ఇవ్వట్లేదని ఎద్దేవా చేశారు. బాయి కాడ మీటర్ పెట్టమని బీజేపీ చెప్పిందని, కానీ తాను పెట్టేదే లేదని సీఎం కేసీఆర్ తెగేసి చెప్పారని హరీష్ రావు వెల్లడించారు.

## కాంగ్రెస్‌కు మరో ఎదురుదెబ్బ

న్యూఢిల్లీ,అగస్టు24: కాంగ్రెస్ పార్టీకి మరో కీలక నేత గుడ్‌బై చెప్పారు. జాతీయ అధికార ప్రతినిధి జైవీర్ షెర్గిల్ అన్ని పార్టీ పదవులకు రాజీనామా చేశారు. పార్టీ అధిష్టానం మొత్తం భజనపరుల కోటరీగా మారిందని ఆయన ఆరోపించారు. ప్రజా ప్రయోజనాల కోసం పార్టీ పాటుపడే పరిస్థితి కనిపించలేదని రాజీనామా అనంతరం వ్యాఖ్యానించారు. ఎనిమిదేళ్లుగా కాంగ్రెస్ పార్టీకి అంకితమై పనిచేశానని, తాను పార్టీ నుంచి తీసుకున్నదేమీలేదని ఆయన స్పష్టం చేశారు. అధిష్టానం అడుగులకు మడుగులొత్తే వారికి అందలాలు దక్కుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాదిగా పార్టీ అధినేత్రి సోనియా గాంధీతో పాటు రాహుల్ గాంధీ, ప్రియాంకా వాద్రా సమయం కోరుతున్నా తనను కార్యాలయానికి పిలవలేదని ఆయన వాపోయారు. కాంగ్రెస్ పార్టీ వాస్తవాల ఆధారంగా నిర్ణయాలు తీసుకోలేకపోతోందని జైవీర్ షెర్గిల్ చెప్పారు. జాతీయ మీడియాలో హిందీ, ఇంగ్లీష్ భాషల్లో అధికార ప్రతినిధిగా పార్టీ అభిప్రాయాలను బలంగా వినిపించే నేతగా పేరున్న జైవీర్ షెర్గిల్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పడం సంచలనం రేపుతోంది. సుప్రీంకోర్టు న్యాయవాదిగానూ మంచిపేరు తెచ్చుకున్న షెర్గిల్ పార్టీని వీడటం కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బేనని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. జైవీర్ షెర్గిల్ ఏ పార్టీలో చేరతారనేది ఇంకా స్పష్టం కాలేదు.

## ఆప్‌ను విచ్ఛిన్నంచేసే కుట్రలు

న్యూఢిల్లీ,అగస్టు24: ఆప్ ఎమ్మెల్యేలను బెదిరించి..పార్టీని విచ్ఛిన్నం చేసేందుకు ప్రలోభాలకు తెరతీశారని బీజేపీపై ఢిల్లీ సీఎం కేజీవ్రాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండ్రోజుల క్రితం ఎక్సైజ్ పాలసీ 2021-22 అమలులో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాకు కమలదళం బంపర్ ఆపర్ చేసిందని చెప్పారు. ఆప్‌ను వీడి కాషాయ కండువా కప్పుకుంటే అన్ని కేసులను ఉపసంహరించుకునేలా చర్యలు తీసుకుంటామని చెప్పిందని తెలిపారు. కొందరు ఎమ్మెల్యేలు తనను సంప్రదించారని బీజేపీ బెదిరించి పార్టీలోకి జాయిన్ చేసుకునేందుకు ప్రయత్నిస్తుందని చెప్పారని కేజీవ్రాల్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితిని సమీక్షించేందుకు ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఈ విషయాలపై చర్చిస్తామని ఢిల్లీ సీఎం చెప్పారు.

# 40 క్వింటాళ్ల పిడీఎస్ బియ్యం పట్టివేత

**గొల్లపల్లి ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం లోని గుంజపడుగు గ్రామ



శివారులో 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై దత్తాద్రి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని తిర్మాలాపూర్ గ్రామానికి చెందిన అక్కేనపల్లి రవీందర్ రేషన్ షాప్ ద్వారా పంపిణీ చేసే బియ్యాన్ని తన డిసిఎం వ్యాన్ లో లోడ్ చేసుకుని ఎవరికి అనుమానం రాకుండా వాటి మీద వడ్ల బస్తాల సంచులు వేసుకుని తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డాడు. రవీందర్ పై కేసు నమోదు చేసి వ్యాన్ ను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

# ఉపాధ్యాయుల ప్రమోషన్, బదిలీలను వెంటనే చేపట్టాలి

**ఉపాధ్యాయ నేత రొట్టె శ్రీనివాస్**

**ధర్మపురి ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** దీర్ఘ కాలికంగా అపరిష్కృతంగా ఉన్న ప్రమోషన్ మరియు బదిలీల షెడ్యూల్ ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల



చేయాలని తపస్ రాష్ట్ర అకాడమిక్ సెల్ కన్వీనర్ రొట్టె శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్మపురి మండలం లోని వివిధ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా తపస్ సంఘ బాధ్యులు మాట్లాడుతూ.... 317 జీవో ద్వారా నష్ట పోయిన ఉపాధ్యాయులకు ప్రభుత్వం సూపర్ న్యూమరి పోస్టులు సృష్టించి వారికి వారి సొంత జిల్లాలలోనే పోస్టులు కేటాయిం చాలని కోరారు. కాంట్రిబ్యూట రీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బండి మహేష్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాశెట్టి రమేష్, సాయిని శ్రీనివాస్, బండి ప్రవీణ్, బి. శ్రీనివాసరావు, కన్నం నాయుడు, కాశెట్టి శ్రీనివాస్, గడిపెల్లి కిరణ్, ధావన్ పల్లి రమేష్, కాశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

**రాయికల్ ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** రాయికల్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో తెలంగాణ గ్రామీణ బాంక్ అల్లిపూర్ శాఖ వారి ఆధ్వర్యంలో సర్పంచ్




జానా స్వరూప గోపి అధ్యక్షతన ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంక్ మేనేజర్ జయంతి మాట్లాడుతూ ఇన్సూరెన్స్, హెల్త్ పాలసీ ల గురించి అవగాహన కల్పించారు.అందురు విధిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని అన్నారు. ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కల్పించి ఎవరు కూడా మోసపోవద్దని అన్నారు. వ్యవసాయ మరియు మహిళా సంఘాల రుణాల గురించి అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలకు డిపాజిట్ల వల్ల కలిగే లాభాల గురించి అవగాహన కల్పించారు. డిపాజిట్ స్కీం లో టీజీబి సహస్ర డిపాజిట్ స్కీం లో 6.1 శాతం వడ్డీ, సీనియర్ సిటిజన్స్ కి 6.60 శాతం వడ్డీ లభిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, బ్యాంకు మేనేజర్ సిహెచ్ జ్యోతి, ఫీల్డ్ ఆఫీసర్ నవీన్,క్యాషియర్ లక్ష్మి, ఎపిఎం శ్రీనివాస చక్రవర్తి, ముల్క రమేష్, గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**రాయికల్ ఆగస్ట్ 24 ( ప్రజామంటలు):** మండలంలోని వడ్డెర కాలనీ లో



మన్నెగుండ్ల పోచయ్య కుమారుడు రాజేందర్ గుండెపోటుతో మృతి చెందగా రామాజి పేట్ గ్రామంలో మన తెలంగాణ విలేఖరి సింగిడి శంకర్ వాళ్ళ అమ్మ అనారోగ్యంతో మృతి చెందగా మరియు సాధన స్కూల్ కరస్పాండెంట్ రఫీ డెంగ్యూ తో మరణించారు. వారి కుటుంబాలను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు. వీరి వెంట గోపి రాజ రెడ్డి గుర్రం మహేందర్ గౌడ్, మండ రమేష్, గంగారెడ్డి, మోహన్ రెడ్డి, రాజు రావు సుధీర్, నారాయణ, నర్సయ్య, నరేందర్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో అల్లర్లకు సీఎం మరో కుట్ర

- **లిక్కర్ స్కాం పై చర్చను దారి మళ్లించేందుకు కేసీఆర్ తెగబడుతున్నడు**
- **కరీంనగర్ 'నిరసన దీక్ష'లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్ ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కేసీఆర్ డైరెక్షన్ లో మరో రెండ్రోజుల్లో హైదరాబాద్ లో మత ఘర్షణలు లేవనెత్తడానికి కుట్ర జరుగుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ స్కాంలో తన బిడ్డ పాత్రపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుండటంతో... ఆ చర్చను దారి మళ్లించేందుకు కేసీఆర్ కుట్రకు తెరదీశాడని అన్నారు. తన బిడ్డను కాపాడుకునేందుకే బీజేపీ ప్రజా సంగ్రామ యాత్రపై దాడులు చేయించి అడ్డుకున్నారని పేర్కొన్నారు. ఎన్ని దాడులు చేసినా... రాళ్లు, రాడ్లు విసిరినా ప్రజా సంగ్రామ యాత్ర ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కల్వకుంట్ల కుటుంబ పాలనను బొంద పెట్టే వరకు పాదయాత్ర కొనసాగించి తీరుతామని పునరుద్ఘాటించారు. అందులో భాగంగా హన్మకొండ ఆర్ట్స్ కాలేజీలో ఈ నెల 27న జరిగే మూడో విడత ప్రజా సంగ్రామ యాత్రకు భారీ ఎత్తున తరలివచ్చి సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ సర్కార్ అక్రమ అరెస్టులు, అరాచక దాడులు, నిరంకుశ నిర్బంధాలపై ఈరోజు కరీంనగర్ లోని తన నివాసంలో బండి సంజయ్ “ నిరసన దీక్ష” చేపట్టారు. ముఖ్యమంత్రి కేసీఆర్ డైరెక్షన్ లో ప్రజా సంగ్రామ యాత్రను ఏ విధంగా అడ్డుకున్నరో ప్రజలు చూశారు. దీనికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసన దీక్షలు విజయవంతమయ్యాయి. ఇది మూడో విడత ప్రజా సంగ్రామ యాత్ర. ఏదో ఒక సాకుతో యాత్రను ఆపాలని కుట్ర చేశారు. కొన్ని చోట్ల మాపై దాడులు చేశారు.. అయినా భరించినం. ఎక్కడా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయలేదు.ప్రజలను కలవాల్సిన సీఎం, పేదల బాధలు తెలుసుకుని భరోసా ఇవ్వాల్సిన సీఎం ఫాంహౌజ్, ప్రగతి భవన్ లో సేద దీరుతున్నరు. బాధ్యతాయుతమైన పార్టీగా బీజేపీ ప్రజా సంగ్రామ యాత్ర చేపడుతున్నామే తప్ప ఎవరినో రెచ్చగొట్టడానికో కాదు. సీఎం కుటుంబంపై లిక్కర్ స్కాం ఆరోపణలొస్తున్న నేపథ్యంలో దారి మళ్లించడానికే పాదయాత్రను అడ్డుకున్నరు. ఇది ప్రజందరికీ అర్థమైంది. కుటుంబ రాజకీయాలు, డైనింగ్ టేబుల్ నిర్ణయాలు ఎంతటి దారుణంగా ఉంటాయో కేసీఆర్ ను చూస్తే తెలుస్తుంది. చిన్నప్పుడు బిడ్డ కింద పడితే పైకి చందమామను చూపో..పక్కోడిని కొట్టే ఏడుపు ఆపుతాం.. కేసీఆర్ కూడా అంతే.. బిడ్డ కోసం నా పాదయాత్రను అడ్డుకున్నడు. దాడులు చేయించిండు. ఏ లంగ దందాలు చూసినా కేసీఆర్ కుటుంబానివే. ఇసుక, మైనింగ్, వైన్స్, రియల్ ఎస్టేట్ దందాలన్నీ వాళ్లవే. చివరకు పత్తాల దందా వాళ్లదే. ఇంకెన్ని బయటకొస్తాయో. 1400 మంది చనిపోయింద్రు. ఆ శవాల చితిమంటలపై కేసీఆర్ కుటుంబం చలి కాచుకుంటోంది. లిక్కర్ స్కాంను దారి మళ్లించేందుకు మరో రెండ్రోజుల్లో హైదరాబాద్ లో మత ఘర్షణలు జరపడానికి కుట్ర చేసిండు. తద్వారా ప్రజల దృష్టి మళ్లించాలని ప్లాన్ వేసిండు. పాదయాత్రను అడ్డుకుంటే బీజేపీకి మైలేజీ పెరుగుతుందనే ఈ కుట్రకు తెరదీశాడు. ఇదంతా సీఎం కనుసన్నల్లోనే జరుగుతోంది. ఎంఐఎం గూండాలను ఆపే ప్రయత్నం చేయడం లేదు. పోలీసుల చేతులు కట్టేసిండ్రు. శాంతిభద్రతలను కాపాడాల్సిన సీఎం కుటుంబమే శాంతిభద్రతలకు భంగం కలిగిస్తోంది. టీఆర్ఎస్ నేతలను పిలిచి రాళ్లు, రాడ్లతో బీజేపీ నేతలపై దాడులు చేయిస్తూ బరితెగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోంది.




సీఎం మోసాలను, కుట్రలను చేసేందుకే ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్నం. కేసీఆర్ కాదుకదా.. ఎవరు అడ్డమొచ్చినా ప్రజా సంగ్రామ యాత్ర ఆపే ప్రసక్తే లేదు. మా ఊపిరి ఉన్నంత వరకు యాత్ర చేసి తీరుతాం. కల్వకుంట్ల కుటుంబాన్ని తెలంగాణ నుండి తరిమితరిమి కొట్టే వరకు బీజేపీ కార్యకర్తలకు విశ్రమించే ప్రసక్తే లేదు. ఎమ్మెల్యేలకు, కార్యకర్తలకు రాడ్లు, రాళ్లు ఇచ్చి దాడులు చేయిస్తున్న కేసీఆర్ కు సిగ్గు లేకుండా పోయింది. మీ లంగా దందాలను ప్రశ్నిస్తే దాడులు చేస్తామని హెచ్చరించడానికా? దాడులు చేయిస్తోంది. ప్రజలు తిరగబడుతున్నా కేసీఆర్ కు సిగ్గు రావడం లేదు.అందుకే ప్రజలే నీపై తిరగబడే రోజులు రాబోతున్నయ్. నీ పాలనకు చరమ గీతం పాడబోతున్నరు.ఈనెల 27న హన్మకొండ ఆర్ట్స్ కాలేజీలో జరిగే మూడో విడత ప్రజా సంగ్రామ యాత్ర సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నం. పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా హాజరవుతున్నారు.కేసీఆర్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్ని నిర్బంధాలు పెట్టినా ఎదురొడ్డి బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని ప్రజలకు, పార్టీ కార్యకర్తలను కోరుతున్నా.నిరసన దీక్షను విజయవంతం చేసిన పార్టీ కార్యకర్తలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ దీక్షలో ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు, పాదయాత్ర ప్రముఖ్ డాక్టర్ జి. మనోహర్ రెడ్డి, బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, సీనియర్ నేత దాసోజు శ్రవణ్, జిల్లా అధ్యక్షులు గంగిడి క్రిష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు జె.సంగప్ప, రాణి రుద్రమదేవి, దరువు ఎల్లన్న పాల్గొన్నారు.

**బండి సంజయ్ పాదయాత్ర**

# నిలిపేసి అరెస్టు హేయమైన చర్య

**జనగామ ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** బండి సంజయ్ నాయకత్వంలో ఈ రాష్ట్ర ప్రభుత్వ అవినీతిని బయటకు తీస్తామని, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతిని ప్రజలకు వివరించి ప్రజా సమస్యలపై పోరాటం చేయాలనే ఉద్దేశంతో పాదయాత్ర ప్రారంభిస్తే నిలిపేసి అరెస్టు చేయడం హేయమైన చర్య అని మాజీ ఎంపీ, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు జి. వివేక్ అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ అరెస్టుకు నిరసనగా జనగామ చౌరస్తాలో జనగామ బిజెపి నిరసన దీక్ష పట్టణ అధ్యక్షులు పవన్ శర్మ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, 5 లక్షల కోట్ల రూపాయల అప్పుల్లో తెలంగాణ రాష్ట్రం ఉందని, మిషన్ కాకతీయ మిషన్ భగీరథ కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు కమిషన్లకే పరిమితమయ్యాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని అన్నారు. బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి మాట్లాడుతూ.... పాదయాత్ర నిర్వహిస్తున్న బండి సంజయ్ కుమార్ ని అప్రజాస్వామిక పద్ధతిలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా గుండాలను రౌడీలను అరెస్టు చేసినట్టు విచక్షణ రహితంగా అరెస్టు చేయడం దారుణమని, వారిని వెంటనే విడుదల చేసి ప్రజా సంగ్రామ యాత్ర సక్రమంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని లేదంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె వి ఎల్ ఎన్ రెడ్డి,ఉడుగుల రమేష్, రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్,




జిల్లా కార్యదర్శి మార్గ ఉపేందర్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు దేవరాయ ఎల్లయ్య, రూరల్ మండల అధ్యక్షులు బండారి తిరుపతి, ప్రధాన కార్యదర్శులు సంపత్, మధు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు మహిపాల్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ, జిల్లా ప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీష్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కోట వినోద్, మూర్చ పట్టణ అధ్యక్షులు తోకల హరీష్, వ్యాసారపు శివ రవి యాదవ్, క్రాంతి పాల్గొన్నారు.

## విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలను

# ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**టిపిటిఎఫ్ డిమాండ్**

**లింగాల ఘనపురం ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** లింగాలఘణపురం మండలంలో తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టి పి టి యఫ్ జిల్లా అధ్యక్షులు బందారపు లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం వెంటనే చొరవ చూపాలని, కనీసం పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించుటకు ప్రతి పాఠశాలకు స్కావెంజర్ను నియమించాలని, నూతన అకాడమిక్ సంవత్సరం ప్రారంభమైనప్పటికీ నేటికీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందకపోవడం, ఉచిత యూనిఫామ్ లు ఇవ్వక పోవడం, మధ్యాహ్న భోజన బిల్లులు ఇవ్వకపోవడం సరైనది కాదని అన్నారు. బడుల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని తెలిపారు . ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఇరవైవేల ఉపాధ్యాయ పోస్టులను, బోధనేతర పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గత ఏడు ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియను వెంటనే నిర్వహించి పాఠశాలలు సమర్థవంతంగా నడుపుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. టిపిటియఫ్. జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లనాగుల రాజు మాట్లాడుతూ.... ప్రభుత్వం



కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని , ఉద్యోగ భద్రతను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ప్రభుత్వము ఉద్యోగులకు ఇవ్వాల్సిన కరువు భత్యం వెంటనే విడుదల చేయాలని, ట్రెజరీలల్లో మూలుగుతున్న ఉపాధ్యాయుల యొక్క జిపిఎఫ్ లోన్, సరెండర్ లీవ్, మెడికల్ రియంబర్స్మెంట్ లను ఆలస్యం చేయకుండ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, మండల నిర్మాణ బాద్యులు యెనగందుల వజ్రయ్య, మండల అధ్యక్షులు యం. గణేష్, ఖాసిం, ప్రవీణ్,సీతారాం నరేంద్ర యాదవ్, శ్రీనివాస చారి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# డెంగ్యూ లక్షణాలతో ఐదేళ్ల బాలుడు మృతి

**కథలాపూర్ ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** మండలం లోని సిరికొండ గ్రామానికి



చెందిన ఐదేళ్ల బాలుడు ఎండి మహమ్మద్ ను డెంగ్యూ కాటేసింది. బాలుడికి ఇటీవల విపరీతమైన జ్వరం రావడంతో తండ్రి ముజీబ్ కరీంనగర్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. పరీక్షించిన వైద్యులు బాలుడిలో డెంగీ లక్షణాలు ఉన్నాయంటూ తెలిపారు. అక్కడి నుండి హైదరాబాద్ తరలించి చికిత్స అందిస్తుండగా చికిత్స పొందుతూ బాలుడు మరణించాడు. బాలుడు మరణంతో సిరికొండ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతుడి తల్లిదండ్రుల రోదన చుట్టుపక్కలవారిని సైతం కంటతడి పెట్టించింది. బాలుడి మృతి చెందిన విషయం తెలుసుకున్న తెరాస వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి ఏనుగు మనోహర్ రెడ్డి బాలుడి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, బాలుడి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ గాండ్ల వీణ స్వామి, ఎంపిటిసి దొప్పల హైమావతి జలంధర్, మల్యాల రమేష్, జవ్వాజి శ్రీనివాస్, ముంజ దశ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ దేవరాజం తదితరులు వున్నారు.




**వయోవృద్దులు తల్లిదండ్రులు పోషణ, సంరక్షణ చట్టం 2007, రూల్స్ 2011 పుస్తకాలను స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో కృష్ణవేణి ఆవిష్కరించారు. పాల్గొన్న వయోవృద్ధుల మరియు వికలాంగుల సంక్షేమ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ చింతకింది రాజు.**



**ఎల్కతుర్తి మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 38 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా మంజూరైన రూ. 38 లక్షల 4 వేల 408 పాయల విలువ గల చెక్కులను అందజేసిన హుస్నాబాద్ ఎమ్మెల్యే శ్రీ వొడితల సతీష్ కుమార్.**

## అక్కన్నపేట మండలం

# జనగామ వాసులకు దళారుల బెడద

**ఎల్కతుర్తి ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** అక్కన్నపేట మండలం జనగామ గ్రామం




దళిత బందు విషయంలో కొంతమంది ముఖ్య నాయకులు మీకు దళిత బంధు రావాలి అంటే మాకు రెండు లక్షల రూపాయలు ఇస్తేనే దళిత బంధు వస్తుందని ఇవ్వని ఎడల దళిత బంధు రాకుండా చేస్తామని బెదిరించడంతో ఈరోజు ఎల్కతుర్తి లో ఎమ్మెల్యే గారిని కలిసి దాదాపు 100 మంది తో కలిసి ఎమ్మెల్యే గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఎమ్మెల్యే సతీష్ బాబు మాట్లాడుతూ.... ఎవరికీ డబ్బులు ఇవ్వకూడదని దళిత బంధు మీకు వచ్చేటట్టు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఆనందంతో దళితులందరూ వెనుదిరిగి వెళ్లిపోయారు.

## గల్ఫ్ సేవా సమితి ఆర్థిక సాయం

**బుగ్గారం ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంకు చెందిన గల్ఫ్ సేవా సమితి సభ్యుడు మసర్తి పోచన్నకు ఇటీవల



ప్రమాదవశాత్తు కాలు విరిగింది. విషయం తెలుసుకున్న గల్ఫ్ సేవా సమితి సభ్యులు బుధవారం అతడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. గల్ఫ్ సేవా సమితి నుండి 5000 రూపాయల ఆర్థిక సాయం కూడా క్షతగాత్రుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కోడీమ్యాల రాజేష్, బత్తిని మహేష్, అజ్మీర్ షరీఫ్, సుంకం గంగారెడ్డి, సిరిమల్లె శ్రీనివాస్, మహబూబ్ అలీ, ఎడ్ల శేఖర్, బొంతల శ్రీనివాస్, మడ్డి శ్రీధర్, జంగ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట సేవలు అందించిన వారికి ప్రతిభ సేవా పురస్కారాలు


**జగిత్యాల ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని టౌన్ హాల్ లో దిశా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కరోనా కాలంలో విశిష్ట సేవలు



అందించిన వారికి ప్రతిభ సేవా పురస్కారాలు అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులు గౌరవనీయులు మంత్రి మాన్యశ్రీ కొప్పుల ఈశ్వర్ పాల్గొని కరోనా కాలంలో పనిచేసిన వారి యొక్క సేవలను కొనియాడి వారిని సన్మానించి సత్కారం చేయడం జరిగింది. వారితో పాటు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. జగిత్యాల జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దావసంత సురేష్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, గొల్లపల్లి ఫాక్స్ చైర్మన్ జగిత్యాల జిల్లా ఫాక్స్ ఫోరం అధ్యక్షులు డాక్టర్ సుంకిసాని రాజ సుమన్ రావు, గొల్లపల్లి మండల జెడ్పిటిసి గోష్కుల జలంధర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## సెప్టెంబర్ 10న జగిత్యాలకు ముఖ్యమంత్రి రాక

**జగిత్యాల ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రం లో సెప్టెంబర్ 10న గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ నిమిత్తం మెడికల్ కాలేజ్, నూతన కలెక్టరేట్ సముదాయం, హెలి ప్యాడ్,



తెలంగాణ భవన్, బహిరంగ సభ స్థల పరిశీలన చేసిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యేలు డా. సంజయ్ కుమార్, చెన్నమనేని రమేష్ బాబు, జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్, కలెక్టర్ జి. రవి, ఎస్పీ సింధు శర్మ, డిసిఎంఎస్ ఛైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి,జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు వెంకట్ రావు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు లత, అరుణ శ్రీ, ఆర్‌డిఓ మాధురి, డిఎస్‌పి ప్రకాష్, స్థానిక కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్ రావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నల్ల బ్యాడ్జీలతో నిరసన

**తరిగొప్పుల ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం రోజున మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసినరు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ.... ఎమ్మెల్సీ కవిత యొక్క లిక్కర్ కుంభకోణం వ్యవహారాన్ని డైవర్ట్ చేయడంలో భాగంగా ఈరోజు మా యొక్క ప్రజా సంగ్రామ యాత్రను అడ్డుకునే ప్రయత్నం చేస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులను కార్యకర్తలను అరెస్టు చేయడం కేసీఆర్ యొక్క నియంతృత్వ విధానానికి నిదర్శనమని అన్నారు. ఈరోజు నియంతృత్వ విధానాలతో ప్రజాస్వామ్య వ్యవస్థను కూనిచేస్తూ తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని ఎంఐఎం పార్టీతో దెబ్బతిస్తున్నారని, మీరు ఇలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడితే రేపు జరగబోయే మూల్యం ఇంతకు రెట్టింపు ఉంటుందని భారతీయ జనతా పార్టీ రాబోయే రోజుల్లో మీకు మీ కుటుంబ పాలనను మీ అవినీతి దుర్మార్గాన్ని అక్రమాలను ఎక్కడికక్కడ నిలువరిస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పబోజు రాంబ్రహ్మం చారి, మండల ఉపాధ్యక్షులు కొన్నె రాజు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు కావటిరాజు, యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు పెద్దబోయిన రాజు, తదితరులు పాల్గొన్నారు.

# "ప్రజామంటలు" వార్తకు 'స్పందన జోరు'

- "ప్రజామంటలు" కు అధికారుల, ప్రజల ప్రశంసలు
- వేగవంతమైన పోలీస్ విచారణ
- త్వరలో వీడనున్న వివాహిత హత్య "మిస్టరీ"
- నిందితుల కోసం పోలీసుల ముమ్మర గాలింపు..?
- నేడో - రేపో - మాపో నిందితుల అరెస్ట్....??

(చుక్క గంగారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్)

**జగిత్యాల ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** తెలంగాణ లోని జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ఈ నెల 18 గురువారం మిట్ట మధ్యాహ్నం జరిగిన "వివాహిత దారుణ హత్య" తీరుపై "ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రిక లు రాసిన ప్రత్యేక వార్తా కథనానికి ప్రజల నుండి, వివిధ శాఖల అధికారుల నుండి స్పందన జోరందుకుంది. ప్రజా నాడిని పసిగట్టి ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను మాత్రమే సేకరించి ఉన్నది ఉన్నట్లు రాసిన ఈ వార్తా కథనం పై బుగ్గారం - ధర్మపురి మండలాల ప్రజలు, వివిధ ప్రాంతాల ప్రజలతో పాటు వివిధ శాఖల అధికారులు సైతం "ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రిక కు 'ప్రత్యేక ప్రశంసలు' అందజేస్తున్నారు.

పోలీసులు హత్య కేసు మిస్టరీని ఛేదించే దిశలో విచారణను వేగవంతం చేశారు. జగిత్యాల డిఎస్పీ ప్రకాష్, ధర్మపురి సిఐ కోటేశ్వర్ లు మంగళవారం బుగ్గరం గ్రామంలో మరోసారి విచారణ చేపట్టారు. హత్య జరిగిన సంఘటనా స్థలాన్ని, చుట్టుపక్కల ప్రాంతాలను వారు పరిశీలించారు. హత్య జరిగిన ప్రాంత చుట్టుపక్కల నివాస ప్రజలతో పాటు బుగ్గారం గ్రామస్తులను కొందరిని మంగళవారం పోలీసులు విచారించారు. ప్రజల వాంగ్మూలం కూడా సేకరించినట్లు తెలిసింది. హంతకులు ఎవరు అనే కోణంలో పోలీసులు ముమ్మరంగా ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. అత్యంత క్రూరంగా హింసించి హత్య చేసిన హంతకుల కోసం పోలీసులు గాలిస్తూ... మరింత ఆరా తీస్తున్నారు. ఉన్నతాధికారులతో విచారించి అనుమానిత వ్యక్తులను అరెస్ట్ చేయనున్నట్లు తెలిసింది. వీరిని విచారించి నేడో - రేపో - మాపో అస్సలైన హంతకులను కూడా దొరుకబట్టి అరెస్ట్ చేస్తూ రిమాండ్ కు తరలిస్తారు కావొచ్చునని ప్రజలు ముచ్చటిస్తున్నారు. మృతురాలు తండ్రి పిర్యాదు మేరకు ఆరుగురిపై కేసు నమోదు అయినట్లు సమాచారం. హత్యకు గల ప్రధాన కారణాలపై పోలీస్ అధికారులు విచారణను వేగవంతంగా కొనసాగిస్తున్నారు. పోస్ట్ మార్టం రిపోర్ట్ కోసం కూడా పోలీసులు కాస్త ఎదిరి చూస్తున్నట్లు తెలిసింది. మృతురాలి మెడలో నుండి మాయమైన పుస్తెల తాడు కోసం కూడా పోలీసులు గాలిస్తుండవచ్చునని ప్రజలు భావిస్తున్నారు. మృతురాలి


మంగళవారం, 23 ఆగస్టు 2022

తాజా - మాజీ సర్పంచుల
గృహాల మధ్య మహిళ దారుణ హత్య

- బుగ్గారంలో... మిస్టరీగా మారిన వివాహిత హత్య కేసు
- కొనసాగుతున్న పోలీస్ ఉన్నతాధికారుల విచారణ
- హత్య జరిగి ఐదు రోజులైనా ఎవరికీ అంతుచిక్కని వైనం
- అత్త గారింటి కుటుంబంపైనే అందరికీ అనుమానం
- మామ, మరిది పైననే ఎక్కువగా అనుమానాలు...

ఈ వివాహితను అస్సలు ఎందుకు చంపారు..

తల్లిదండ్రులు ఆరోపించిన వ్యక్తుల పై, వారి యొక్క నేర చరిత్ర పై కూడా పోలీసులు విచారణ కొనసాగిస్తారు కావొచ్చునని ప్రజానీకం అభిప్రాయపడుతోంది. నిజంగా వారే హత్య చేశారా...? వారి వెనుకాల ఎవరన్నా ఉండి చేయించారా..?? వీరెవరూ కాకుండా ఇంకా వేరే వ్యక్తులు గానీ, దొంగలు గానీ ఎవరైనా హత్య చేశారా....??? అనే కోణంలో కూడా పోలీస్ అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం. మరింత సమాచారం కోసం సంబంధిత పోలీస్ అధికారులను చరవాణి ద్వారా సంప్రదించగా వారు నిరాకరించారు.

# కళారూపాలను పరిరక్షించుకోవాలి


**జనగామ ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** సమాజ చైతన్యానికి కళారూపాల ఆవశ్యకత ఎంతో ఉందని, వాటిని కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి కలవల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి కార్యాలయంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కె.వి.రమణాచారి ఆధ్వర్యంలో కమిటీ పిలుపుమేరకు ఆగస్టు 22వ తేదీ ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు డి.పి.ఆర్.ఓ. జిల్లా జానపద కళాకారుల అధ్యక్షుడు ఊర సంపత్ తో కలిసి కేక్ కట్ చేసి కళాకారులకు తినిపించారు. ఈ సందర్భంగా డి.పి.ఆర్.ఓ. మాట్లాడుతూ కళాకారుల ద్వారానే ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు గ్రామాల్లో విస్తృత ప్రచారం జరుగుతున్నదన్నారు. నేటికి ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయిలో చేరుతున్న ప్రచారానికి ప్రజలు నీరాజనం పడుతున్నారంటే జానపద కళాప్రదర్శనల గొప్పదనం అన్నారు. ఏ కళారూపమైన ఒక అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి సంక్షిప్తంగా వివరించాలంటే కళారూపాలు తప్పనిసరి అని, ప్రస్తుత తరుణంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెరిగినా కాలానుగుణంగా మారుతున్న పరిస్థితుల కనుగుణంగా జానపద కళారూపాలకు వన్నె తగ్గలేదని, వాటికి ఆదరణ ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అందుకు మనదేశ సంస్కృతి సాంప్రదాయాలు కారణమన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా జానపద కళాకారుల అధ్యక్షులు



ఊరసంపత్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీడి కంటి శ్రీనివాస్ మండల అధ్యక్షుడు మారపాక కుమారస్వామి మండల ప్రధాన కార్యదర్శి కాదారి ఐలయ్య స్టేషన్ఘన్పూర్ మండల కన్వీనర్ గోవింద్ బిక్షపతి అనంతపురం రాజు మహిళా కోలాటం సభ్యులు స్వర్ణ రేణుక లక్ష్మీ సునీత తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆర్డీవోకి తెజస వినతిపత్రం

**మెట్టుపల్లి ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ఆశగా ఎదురుచూస్తున్న రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో మెట్ పల్లి ఆర్డీవో కార్యాలయంలోని డివిజనల్ పరిపాలనా అధికారికి వినతిపత్రం అందించారు. అనంతరం పార్టీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగులు దీర్ఘకాలికంగా ఎదురుచూస్తున్న టిఆర్టీ, జూనియర్ మరియు డిగ్రీ లెక్చరర్ పోస్టులతో పాటు గ్రూప్ 2,3,4 నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలన్నారు. అగ్నిపథ్ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనే రైల్వే కేసుల్లో ఇరుక్కున్న నిరుద్యోగులపై బేషరతుగా కేసులు ఎత్తివేయలన్నారు. విఆర్వో ఉద్యోగుల్ని యథాతథంగా కొనసాగిస్తూ, విఆర్యేల న్యాయమైన కోరికల్ని పరిష్కరించాలని, అన్నిటికన్నా ముఖ్యంగా 2018 ఎన్నికల హామీ ప్రకారం నిరుద్యోగుల అందరికి నెలకి 6 వేల నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జిల్లాపెల్లి దిలీప్, యువజన సమితి నియోజకవర్గ అధ్యక్షుడు వన్నెల శశి, నాయకులు బొడ్డు సుధాకర్, తోగిటి లక్ష్మినారాయణ, చేపూరి సతీష్, బత్తుల నాగరాజు, జోగిపాటి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## హరి హరాలయములో ఘనంగా రుద్ర హవనం, అన్నపూజ



**జగిత్యాల ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని బ్రాహ్మణ వీధి హరిహరాలయంలో శ్రావణ మాసోత్సవములో భాగంగా బుధవారం రుద్రహోమం అన్న పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. రుద్ర హవనములో భాగంగా మన్యసూక్తము, దుర్గా సూక్తం, పంచోపనిషత్తులు తదితర సూక్తాలతో హవనమును కొనసాగించారు. విచ్చేసిన భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదములు ఆశీర్వచనములు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం కొనసాగింది. వైదిక క్రతువులు సభాపతి తిగుళ్ల సూర్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో కొనసాగాయి.

## ఉదయించిన సూర్యుడు... ప్రతినిత్యం ప్రజా సేవకుడు....

**మానకొండూర్ ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలో రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్ మరియు



మానకొండూర్ శాసనసభ్యులు డా.రసమయి బాలకిషన్ తొలిపొద్దు పర్యటనలో భాగంగా ఈరోజు మానకొండూర్ నియోజకవర్గంలోని శంకరపట్నం మండలంలో విస్తృతంగా పర్యటించారు. వేకువ జామున ఎరడపల్లి గ్రామానికి చేరుకొని సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి పలువురు లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం అరకండ్ల గ్రామంలో నూతన రేషన్ షాప్ ను ప్రారంభించి, కన్నాపూర్, రాజాపూర్, కొత్తగట్టు, కేశవపట్నం గ్రామాలలో విస్తృతంగా పర్యటించి, లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించి, తమ సానుభూతి తెలిపారు.

## బిజెపి జనగామ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

**జనగామ ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో రాష్ట్ర



ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు కల్పించిన ఎదుర్కోవడానికి బిజెపి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్ వెంకటస్వామి, జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంతరెడ్డి, రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి, కె వి ఎల్ ఎన్ రెడ్డి, ఉడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్ జిల్లా ప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీష్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు దేవరాయి ఎల్లయ్య, పట్టణ అధ్యక్షులు పవన్ శర్మ, సంపత్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రామకోటి నాయక్ పాల్గొన్నారు.

# ఆర్.సి.ఓ.కు గిరిజన సంఘాల వినతి పత్రం

**హుస్నాబాద్ ఆగస్టు 24 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లెలగడ్డ లోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల మరియు కళాశాలలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్సిఓ వెంకన్న సందర్శించారు. గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఇటీవల గిరిజన నాయకులు చేసిన ధర్నా, మీడియాలో వచ్చిన వార్తలపై స్పందించిన ఆర్.సి.ఓ., గురుకులంలో నెలకొన్న సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గురుకులంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గిరిజన సంఘాల నాయకులు ఆర్సిఓకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆర్.సి.ఓ. వెంకన్న మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులు తెలిపిన వివరాల మేరకు ఎలాంటి పొరపాట్లు లేకుండా మెనూ ప్రకారం భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగిందన్నారు. వారం పది రోజుల్లో గురుకులానికి స్టాఫ్ నర్స్ ను నియమిస్తామని, హిందీ టీచర్ తో పాటు అవసరమైన బోధన సిబ్బందిని కూడా నియమిస్తామన్నారు. ఐఐటీ మెయిన్స్ రాసిన విద్యార్థులలో రాష్ట్రస్థాయిలోనే జిల్లెలగడ్డ గురుకుల కళాశాల నుండి 96 శాతం ఎంపికయి ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. అదేవిధంగా గురుకులాలో ఐఐటి, ఎంసెట్, ఎంబిబిఎస్, నీట్ పరీక్షల కోసం ప్రణాళికలు రూపొందించి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. గురుకులంలో కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని పూర్తిచేసి, నీటి వసతి కోసం మరొక బోర్వెల్ ను కూడా ఏర్పాటు చేసేలా ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామని, మరో రెండు మూడు రోజుల్లో విద్యార్థులకు అవసరమైన క్రీడా సామాగ్రిని కూడా తెప్పిస్తామన్నారు. ప్రతి నెల గురుకులాలను సందర్శించి ఎప్పటికప్పుడు గురుకులాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేస్తానన్నారు. ఇంకా విద్యార్థులకు రావలసిన పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, టై, బెల్ట్, షూ లు కూడా ప్రభుత్వం నుండి విద్యార్థులకు త్వరగా వచ్చేలా ఏర్పాటు చేస్తామన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, సమయపాలన పాటించని ఉపాధ్యాయులను ఉపేక్షించకుండా చర్యలు తీసుకుంటామని, ఈ విషయమై ప్రిన్సిపాల్ కు తగిన సూచనలు ఇచ్చామన్నారు. ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ను బదిలీ చేయాలని గిరిజన సంఘాల నాయకులు చేస్తున్న డిమాండ్ ను ఉన్నత అధికారులకు తదుపరి చర్యల నిమిత్తం తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు శివరాజ్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి సత్యం నాయక్, రాజు నాయక్ ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## 16వ డివిజన్ కార్పోరేటర్ బోనాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో

# “సామూహిక శ్రీమంతాల వేడుకలు”

### గర్భిణీలకు గాజులు, చీర,పండ్లు, మిఠాయిలు అందజేత

**కరీంనగర్ ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** కరీంనగర్ పట్టణం 16 వ



డివిజన్ లోని గర్భిణీలకు తోబుట్టువుగా సామూహిక శ్రీమంతాలను నిర్వహించడం అనందంగా ఉందన్నారు కార్పోరేటర్ బోనాల శ్రీకాంత్. వైద్య శాఖ అధ్వర్యంలో పౌష్టికాహారం అందించి గర్భిణీలందరికి సుఖప్రసవం జరిగి, పండండి బిడ్డలు జన్మించాలని ఆకాంక్షించారు. కరోనా కారణంగా గత రెండు సంవత్సరాలుగా ఈ సామూహిక శ్రీమంతాలను నిర్వహించలేక పోయానని ఆవేదనవ్యక్తం చేశారు. ఇక పై ప్రతి సంవత్సరం డివిజన్ లోని వారికి తోబుట్టువుగా ఉంటూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తానన్నారు. గర్భిణీ స్త్రీలు ఎక్కువ పోషకాలు ఉన్న ఆకు కూరలు, కాయగూరలు, పాలు, గుడ్లు, పండ్లు, పప్పులు అధికంగా తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు సిడిపిఓ ఉమారాణి. అంగన్ వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బాలామృతం చిన్నపిల్లలకు చాలా మంచి ఆహారమని, బాగా ఉడికిన తర్వాత చిన్నపిల్లలకు అందిస్తే ఆరోగ్యంగా ఉంటారన్నారు.

## ఎల్కతుర్తి సొసైటీ బ్యాంక్ ఆధ్వర్యంలో కూలింగ్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం

**ఎల్కతుర్తి ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి సొసైటీ బ్యాంక్ ఆధ్వర్యంలో కూలింగ్ వాటర్ ప్లాంట్ ని ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో



ప్రారంభం చేయడం జరిగినది ఇట్టి వాటర్ ప్లాంట్ చుట్టూ నాలుగు మండలాల్లో కూడా లేనటువంటి ప్లాంటును ఐఎస్ఐ కంపెనీ ద్వారా 25 లక్షల ఖర్చుతో మండలం మొత్తం ఎలాంటి ఫంక్షన్లకు అయినా అతి తక్కువ ధరకే కూలింగ్ వాటర్ సప్లై చేస్తామని సింగిల్విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ అన్నారు. ఒక రోజుకి దాదాపు ఆరు వేల లీటర్లు సప్లై చేయగలమని అన్నారు దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సతీష్ బాబు జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ ఎంపీపీ మేకల స్వప్న ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు కడారి రాజు రైల్వే బోర్డు చైర్మన్ వెల్తురు స్వామి సింగల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి కే డి సి సి బ్యాంక్ చైర్మన్ కోడూరి రవీందర్ సింగల్ విండో మాజీ చైర్మన్ నాయిని మదన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. ఎల్కతుర్తి సొసైటీ బ్యాంకు ఆధ్వర్యంలో రైస్ మిల్లు కట్టడం కోసం ఎమ్మెల్యే గారిని స్థలం కోసం కోరగా సర్వే నెంబర్ 380 లో ఐదు ఎకరాల భూమి సాంక్షన్ చేసినట్టు ఎమ్మార్వో ఆధ్వర్యంలో ప్రకటించారు.

## అర్హులకు పథకాలు చేరాలి

### ఎంపీపీ చిలుక రవీందర్

**చొప్పదండి ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు చేరేలా ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని ఎంపీపీ చిలుక రవీందర్



ఉద్బోధించారు. చొప్పదండి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశానికి అధ్యక్షత వహించిన చిలుక రవీందర్ మాట్లాడుతూ.... నూతన పెన్షన్ల లబ్ధిదారుల ఎంపిక, ఇంటింటికీ నల్లా, సరైన ఓల్టేజితో ఇంటికి వ్యవసాయానికి విద్యుత్ సరఫరా జరగక పోతే యంత్రాంగం విఫలమైనట్లుగా భావించ వలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా చొప్పదండి మండలానికి ఉత్తమ మండలంగా ప్రభుత్వ అవార్డ్ రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ ఇందుకు కృషి చేసిన ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పత్రికా విలేఖరులు, సామాజిక కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలియ చేశారు. మండలంలో పురోగతిలో ఉన్న ప్రభుత్వ నిర్మాణాలు పూర్తి చేయించి భవనాలు, నిర్మాణాలు ఉపయోగంలోకి తీసుకు రావాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులను కోరారు. చొప్పదండి యూ.పి.ఎస్.సి. బిల్డింగ్ అవసాన దశలో ఉంది. కొత్త భవనాన్ని నిర్మించాలి లేదా ఉన్న భవనాన్ని బాగుచేయాలి అని సింగిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. ఇదే పాఠశాలలో 5 తరగతులకు గాను ముగ్గురే ఉపాధ్యాయులు ఉన్నారని, ఉపాధ్యాయులను నియమించాలని కో ఆప్షన్ సభ్యులు పాషా అన్నారు. సమావేశంలో జెడ్.పి.టి.సి. మాచర్ల సౌజాన్య, ఇంఛార్జి ఎంపిడిఒ శ్రీనివాస్ రెడ్డి, అంగన్ వాడి ప్రాజెక్ట్ అధికారి కస్తూరి, ఎంపీవో రాజగోపాల్ రెడ్డి, సర్పంచులు అప్పిడి సౌజన్య శ్యామ్ సుందర్ రెడ్డి, లింగంపల్లి లావణ్య, కొత్తపల్లి రామకృష్ణ, చిలుక లింగయ్య, వెలమ నాగిరెడ్డి, ఎంపీటీసీ లు గోపు మంగమ్మ, కట్టేకొల తారా, కూకట్ల తిరుపతి కో ఆప్షన్ సభ్యులు పాషా రహ్మాన్, పలువురు మండల అధికారులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాతపరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపీఎస్.

జగిత్యాల ఆగస్ట్ 24 (ప్రజామంటలు): బయోమెట్రిక్ విధానం ద్వారా అభ్యర్థుల వేలిముద్రలు సేకరణ. అభ్యర్థులు నిర్ధేశించిన సమయానకి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. జిల్లాలో మొత్తం 30 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు ఇందులో 8703 మంది అభ్యర్థులు పరీక్ష కు హాజరు అవుతారు. ఈనెల 28-08-2022 ఆదివారం జరుగు కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష ఉన్నందున జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా పరీక్షల రీజనల్ కోఆర్డినేటర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల చీఫ్ సూపర్డెంట్ లకు, అబ్జర్వర్లకు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు, కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షకు సంబదించి ఏర్పాట్లపై సమావేశాని నిర్వహించడం జరిగింది. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... ఆగస్టు 28న నిర్వహించబోయే కానిస్టేబుల్ పోస్టుల నియామక ప్రిలిమినరీ పరీక్షను పకడ్బంధిగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో మొత్తం 30 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని(జగిత్యాల(24), కోరుట్ల (06) ఇందులో 8703 మంది అభ్యర్థులు పరీక్ష కు హాజరు అవతరని తెలిపినారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించబడే ఈ రాత పరీక్షను సజావు నిర్వహించేందుకు పోలీసు శాఖా తరుపున అన్ని ఏర్పాట్లు పుర్తిచేసమని రాత పరీక్షను సజావు కోనసాగేందుకు ప్రతి ఒక్కరు చోరవ చూపాలని సూచించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఫర్నిచర్, గాలి, వెలుతురు, నీటి వసతి ఏర్పాటు చేయాలని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలకు పగడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. రాత పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు గుర్తింపు కొరకు బయోమెట్రిక్ పద్ధతిలో వేలిముద్రలు తీసుకోవడం జరుగుతుందని దీనికోసం బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు బయోమెట్రిక్ పై శిక్షణ పొందిన కానిస్టేబుళ్లను అదనముగా కేటాయించడం జరుగుతుందని పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి టెక్నికల్ ప్రాబ్లం లేకుండా చూడాలని సూచించారు. బయోమెట్రిక్ లో ఫింగర్ ప్రింట్ రాని అభ్యర్థులకు మ్యాన్ వెల్ ఫింగర్ ప్రింట్ టెక్నీషియన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపినారు. అధునాతన టెక్నాలజీఉపయోగించి పరీక్షలు నిర్వహిస్తున్నందున పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగకూడదని అన్నారు. పరీక్షా కేంద్రాల్లోనికి



అభ్యర్థులు చీఫ్ సూపర్డెంట్ లకు, అబ్జర్వర్లకు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు, మరియు ఇన్విజిలేటర్లకు మాత్రమే అనుమతి ఉందని తెలిపారు. ఈ రాత పరీక్ష పూర్తిగా రీజినల్ కో-ఆర్డినేటర్ వేణుగోపాల్, పోలీస్ నోడల్ ఆఫీసర్ ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఎవరికి ఎలాంటి సందేహాలు ఉన్నా వారి దృష్టికి తీసుకువచ్చి వారి సందేహాలు నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో చీఫ్ కోఆర్డినేటర్ వేణుగోపాల్, డిఎస్పి ప్రకాష్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సి.ఐ లు రాజశేఖర్ రాజు, కిషోర్, కృష్ణకుమార్, రమణమూర్తి, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ సరిలాల్, మరియు వివిధ కళాశాల ప్రిన్సిపల్, పరీక్షా కేంద్రాల ఛీఫ్ సూపరింటెండెంట్లు, రూట్ అధికారులు, ఐ.టి. కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంపై

# మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

**తిమ్మాపూర్ ఆగస్టు 24 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండల కేంద్రంలో



తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చక ప్రజలను మోసం చేయడంపై నేడు మండల కేంద్రంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డా.కవ్వంపల్లి హాజరయ్యారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి మాట్లాడుతూ.... అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్ల ద్వారా ఎమ్మెల్యేగా గెలిచిన స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నియోజకవర్గంలో ఉన్న దళితులకు న్యాయం చేయని అసమర్ధ ఎమ్మెల్యే ఉండటం సిగ్గు చేటు. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి తిమ్మాపూర్ బస్ స్టాండ్ లోని ఆర్టీసీ స్థలంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్, జగ్జీవన్ రావు విగ్రహలను ఆర్టీసీ ఎండీతో మాట్లాడి విగ్రహాలను ఆవిష్కరించని అసమర్ధ, చాతకాని ఎమ్మెల్యే స్థానిక ఎమ్మెల్యే అని అన్నారు. అదే విధంగా అల్గునూర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని రోడ్డు వెడల్పులో తొలగించి మళ్ళీ రోడ్డు పనులు పూర్తయినా తర్వాత తిరిగి ఏర్పాటు చేస్తామని చెప్పిన ఎమ్మెల్యే రెండు ఏండ్లు గడిచిన ఇప్పటివరకు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. నియోజకవర్గంలో ఎంతోమంది ఇండ్లు లేని నిరుపేదలు ఉన్న ఒక్కరికి కూడా ఇండ్లు ఇవ్వకపోగా కట్టిన ఇండ్లను కూడా నిజమైన లబ్ధిదారులకు



ఇవ్వకుండా ఎమ్మెల్యే మరియు స్థానిక అధికార పార్టీ నాయకుల అనుచరులకు ఇండ్లు కేటాయించి నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వకుండా స్థానిక అధికారులు అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా వ్యవహరించడం సరైనది కాదు అన్నారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని డబల్ బెడ్ రూం ఇండ్ల పంపిణిలో జరిగిన అవకతవకలపై విచారణ చేసి నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించే వరకు కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటం చేస్తామన్నారు. అదే విధంగా ఈ మండలంలో ఎమ్మెల్యే అనుచరులు,స్థానిక ప్రజాప్రతినిధుల ఆగడాలు, సెటిల్ మెంట్లు,భూ మాఫియా, ఇసుక మాఫియాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ వేదిస్తున్నారని అన్నారు. వీటన్నిటిపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. రైతులకు రుణమాఫీ చేయకుండా నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి మరియు రేషన్ కార్డులు,పెన్షన్లు ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అనంతరం రాజీవ్ రహదారిపై ధర్నా నిర్వహించి స్థానిక ఎమ్మార్వోకి వినతిపత్రం అందించారు.

# పేదలకు వరం...కల్యాణ లక్ష్మి పథకం

### సంక్షేమ శాఖల మంత్రి ఈశ్వర్

**ధర్మపురి ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక, కేసిఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, వాటిల్లో ముఖ్యమైనది కళ్యాణ లక్ష్మి పథకం అని, అది పేదలకు వరం అని సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బుధవారం ధర్మపురి క్షేత్రంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మీ, షాధిముబారక్ పథకాల కింద ప్రభుత్వంచే మంజూరైన 89 మంది లబ్ధిదారులకు 36 లక్షల 74 వేల 240 రూ విలువగల చెక్కులను మంత్రి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం చంద్ర శేఖర్ రావు పాలనలో పేదలు, బడుగు, బలహీన వర్గాలకు లబ్ది చేకూర్చేలా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విదంగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లాంటి గొప్ప పథకాలు అమలవుతున్నాయని కొనియాడారు. అలాగే పేదప్రజల ఆడ పిల్లల పెండ్లి ఇబ్బందులు గ్రహించి, వారికి ఆర్థిక చేయూతనిస్తున్న రాష్ట్రం ఒక్క తెలంగాణ మాత్రమేనని గుర్తుచేశారు. పేద ప్రజలు అనారోగ్యంతో ఆసుపత్రులలో చేరి, అనేక ఇబ్బందులు పడుతూ అప్పులు అయిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఆర్థిక చేయూత నిస్తుందని, వారికి ఆపత్కాలంలో అండగా నిలిచే గొప్ప పథకాల అమలు తెలంగాణ ప్రభుత్వం కు దక్కిందన్నారు. ఇప్పటికే నియోజక వర్గంలో 30 వేల కుటుంబాలకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులందించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంత, కరీంనగర్ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి,



ధర్మపురి మున్సిపల్ ఛైర్ పర్సన్ సంగి సత్తెమ్మ, ఎంపీపీ చిట్టిబాబు, జడ్పీటీసీ బత్తిని అరుణ, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ అయ్యోరి రాజేష్, వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మన్ సునిల్,, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రామయ్య, అధికారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారమే కమ్యూనిస్టుల ధ్యేయం

**కోరుట్ల ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్. బోస్ కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జగిత్యాల జిల్లా మూడో మహాసభ కొరట్ల డివిజన్ కేంద్రంలోని సి.ప్రభాకర్ భవన్లో జరిగిన సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు విఎస్ బోస్




మాట్లాడుతూ.... కేంద్రంలో ప్రధాని మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు ప్రతిఘటించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లాలో ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీ తెరిపించాలని పిఎఫ్ ఉన్న బీడీ కార్మికులందరికీ 2016 రూపాయలు జీవనభృతి ఇవ్వాలని బీడీ పరిశ్రమపై జీఎస్టీని రద్దు చేయాలని పరిశ్రమను కాపాడాలని అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని స్థలము ఉన్న ప్రతివారికి 6 లక్షల రూపాయలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సాయం చేయాలని ఈపీఎఫ్ నుండి రాజీనామా చేసిన తర్వాత ఇచ్చే కనీస పెన్షన్ 6000 రూపాయలు కేంద్ర సంక్షేమ బోర్డు నుండి ఇవ్వాలని కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలని 57 ఏళ్లు నిండిన వృద్ధ దంపతులకు పెన్షన్ వెంటనే ఇవ్వాలని పెట్రోల్ డీజిల్ ధరలు వంట గ్యాస్ ధరలు నిత్యవసర వస్తువులు తగ్గించాలని గల్ఫ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తీర్మానించడం అయింది. ముందుగా పార్టీ జెండాను ఎగురవేసిన అనంతరం అమరులైన యోధులకు నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర నాయకులు బోయిని అశోక్ ,సీనియర్ నాయకులు సిహెచ్ విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, కార్యదర్శి ఎండి ముక్రం, జిల్లా నేతలు కొక్కుల శాంత, ఎన్నం రాదా, భూమేశ్వర్, మునుగురి హనుమంతు, ఎండి ఉస్మాన్, కొండ రాజయ్య, భూమా రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, సహాయ కార్యదర్శిగా ఇరుగురాల, భూమేశ్వర్ పాల్గొన్నారు.

## బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలి

**రఘునాథపల్లి ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీల షెడ్యూలు వెంటనే ప్రకటించాలని టీఎస్



యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా రఘునాథపల్లి మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర విద్యారంగంలో నెలకొన్న సంక్షోభం పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. నాలుగేళ్ళుగా బదిలీలు, ఏడేళ్లుగా పదోన్నతులు, పదిహేడు ఏళ్లుగా పర్యవేక్షణ అధికారుల నియామకాలు లేక పాఠశాల విద్యావ్యవస్థ లో సంక్షోభం నెలకొందని అన్నారు. అలాగే సబ్జెక్టు టీచర్ల కొరత తో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలిపారు. రాష్ట్రపతి నూతన ఉత్తర్వుల ప్రకారం సంక్షోభం పరిష్కారానికి మార్గం సుగమం అయినప్పటికీ రాష్ట్ర విద్యాశాఖ నిర్లక్ష్యం కారణంగా షెడ్యూల్ విడుదల చేయడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు చిదురాల నాగరాజం, జిల్లా కార్యదర్శి జ్యోతి శ్రీహరి, పెంటారెడ్డి ఇన్నారెడ్డి, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులకు నిరసనగా బీజేపీ శ్రేణుల ఆందోళన

**సికింద్రాబాద్ ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** రాష్ట్రంలోని బీజేపీ నాయకుల అక్రమ అరెస్ట్ లు, దాడులకు నిరసనగా బుధవారం బన్సీలాల్ పేట డివిజన్ లో భారతీయ జనతాపార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. జబ్బర్ కాంప్లెక్స్ వద్ద నున్న రాజ్యాంగ నిర్మాత డా. బీ. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఈ సందర్భంగా కేసీఆర్ సర్కార్పై ఆరోపణలు చేస్తూ ఒక వినతి పత్రం సమర్పించారు.



పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిన టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఒక్క క్షణం కూడ రాష్ట్రంలో పాలన చేసే నైతికత లేదని నాయకులు విమర్శించారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ లోక్సభ పార్టీ ఇంచార్జీ టి.రాజశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు హరినాథ్ నాయి, ఉమేశ్ ఖండేల్వాల్, ఆనంద్ యాదవ్, కుర్మ శంకర్, ఎస్.రాజు, వై. సురేశ్, ఏ. శ్రీనివాస్, బీ. లక్ష్మన్, సదానంద్, తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com